


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 127 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 13 సెప్టెంబర్ 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326


## 13 నుంచి 15 వరకు ప్రధాని ఐదు రాష్ట్రాల పర్యటన

- మిజోరం, అస్సాం పశ్చిమబెంగాల్ బీహార్ రాష్ట్రాలు ఉన్నాయి
- ఈ పర్యటనల్లో భాగంగా ప్రధాని మొత్తం రూ.71,850 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- కోల్‌కతాలో 16వ 'కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్-2025' ని ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.
- మణిపూర్‌లోని చురాచంద్‌పూర్‌లో రూ.7,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



## భారత ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, ప్రముఖులు
- ఇటీవలి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై గెలుపు
- మహారాష్ట్ర గవర్నర్ పదవికి నిన్ననే రాజీనామా
- ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుంచి కీలక పదవికి ఎంపిక





## సెప్టెంబర్ 15 నుంచి రుతుపవనాల తిరోగమనం

- సాధారణంగా జూన్ ఒకటో తేదీన కేరళలో నైరుతీ రుతుపవనాలు ఎంటర్ అవుతాయి
- ఆ తర్వాత జూలై 8వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వర్షాలు నమోదు అవుతాయి.
- ఈ ఏడాది పశ్చిమ రాజస్థాన్ నుంచి రుతుపవనాలు సెప్టెంబర్ 15వ తేదీ నుంచే తిరోగమనం చెందనున్నట్లు ఐఎండీ ఒక ప్రకటన

# గోదావరి, కృష్ణా పుష్కరాలపై స్పెషల్ ఫోకస్

- టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు
- శాశ్వత ప్రాతిపదికన సెంట్రిక్ ఘాట్స్ ఏర్పాట్లపై దిశానిర్దేశం
- టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యం
- గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు



హైదరాబాద్

గోదావరి, కృష్ణా పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. శాశ్వత ప్రాతిపదికన సెంట్రిక్ ఘాట్స్ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత - మిగతా3లో

## సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయి



- బొగ్గు బ్లాక్‌లు దక్కకపోవడంతో సింగరేణి ఇబ్బందులు ఎదుర్కొంటోంది: భట్టి విక్రమార్క
- సింగరేణి బోర్డు కీలక నిర్ణయం.. ఖనిజాల తవ్వకాలపై ఫోకస్..
- బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం
- సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చోరీకి పాల్పడింది

- ఓట్ల చోరీపై మాట్లాడే రాహుల్.. దీనికి ఏం సమాధానం చెప్తారు?
- పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాహుల్ ఫోటోలు దిగారు.. ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఏంటీ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంపై మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. తమ పార్టీని వీడిన పలువురు కాంగ్రెస్‌లో చేరారని బీఆర్ఎస్ అంటుంటే, వారు తమ పార్టీలో చేరలేదని కాంగ్రెస్ అంటోంది. అయితే దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి స్పందించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చోరీకి పాల్పడిందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాహుల్ ఫోటోలు దిగారని, ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఏంటని ప్రశ్నించారు. ఓట్ల చోరీపై మాట్లాడే రాహుల్.. దీనికి ఏం సమాధానం చెప్తారని నిలదీశారు కేటీఆర్. ఇక తాము కాంగ్రెస్‌లో చేరలేదని ఎవరిపై అయితే ఆరోపణలు - మిగతా3లో



## భారత సైనికుల్ని కరిగించేందుకు చైనా ఆయుధాలు

- అమెరికా సెనెటర్ సంచలన వ్యాఖ్యలు
- ఐదు సంవత్సరాల క్రితం వివాదాస్పద సరిహద్దు వద్ద ఘర్షణపడ్డాయి
- అప్పుడు చైనా విద్యుదయస్కాంత ఆయుధాలను ఉపయోగించింది"
- "సుదీర్ఘకాలంగా చైనా, భారత్ మధ్య సంబంధాలు విశ్వాసలేమితో కొనసాగుతున్నాయి.

## భారత్‌ను చైనాకు దూరం చేయడమే మా ప్రాధాన్యం

- భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ కీలక వ్యాఖ్యలు
- భారత్‌ను యూఎస్ వైపునకు తీసుకురావడం అత్యంత ముఖ్యమైన విషయమని
- తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జీ కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలి
- యూఎస్ మొత్తం జనాభా కంటే భారత్‌లో మధ్యతరగతి ప్రజలే ఎక్కువ
- ఆ దేశ మార్కెట్ అమెరికాకు అపారమైన అవకాశాలను అందిస్తుంది



# టీడీపీపైనే బీజేపీ భారం!


- తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మరోసారి క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం
- ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రభావవంతమైన పార్టీగా ఎదిగింది
- రాష్ట్ర విభజన తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో ఉనికి కోల్పోయింది. అయినా సరే అక్కడ క్యాడర్ కొనసాగుతోంది.
- ప్రధానంగా సెటిలర్స్ ఉన్న గ్రేటర్ హైదరాబాద్, ఖమ్మం వంటి జిల్లాల్లో ఇప్పటికీ టిడిపి జెండాలు కనిపిస్తూనే ఉన్నాయి
- అయితే ఇప్పుడు మరోసారి గ్రేటర్లో తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం



హైదరాబాద్

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మరోసారి క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రభావవంతమైన పార్టీగా ఎదిగింది. సుదీర్ఘకాలం అధికారంలో ఉంది. ప్రతిపక్ష పాత్ర కూడా పోషించింది. రాష్ట్ర విభజన తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో ఉనికి కోల్పోయింది. అయినా సరే అక్కడ క్యాడర్ కొనసాగుతోంది. ప్రధానంగా సెటిలర్స్ ఉన్న గ్రేటర్ హైదరాబాద్, ఖమ్మం వంటి జిల్లాల్లో ఇప్పటికీ టిడిపి జెండాలు కనిపిస్తూనే ఉన్నాయి. అయితే ఇప్పుడు మరోసారి గ్రేటర్లో - మిగతా3లో


## సుప్రీంకోర్టులో సెల్ఫీలు, రీల్స్ ఇక కుదరదు



- హై సెక్యూర్టీ ఏరియాలో ఫోటోలు, వీడియోలు బ్యాన్
- ఒకవేళ ఎవరైనా ఈ నియమావళి ఉల్లంఘిస్తే, వారిపై కఠిన చర్యలు
- శుక్రవారం కోర్టు సెక్రటరీ జనరల్ ఈ సర్క్యూలర్ జారీ
- ఆ ఆదేశాలు లాయర్లు, ఫిర్యాదుదారులు, ఇంటర్న్లు, న్యాయ క్లర్క్‌లు, స్టాఫ్, విజిటర్స్‌కు వర్తించనున్నాయి
- కేవలం అధికార ప్రోగ్రామ్‌లకు మాత్రమే ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అనుమతి

# భారత ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

**న్యూఢిల్లీ:** భారత దేశపు 15వ ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం చేశారు. శుక్రవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు, కేంద్ర మంత్రులు పలువురు ఎన్డీయే కూటమి సీఎంలు, మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, జగ్దీప్ ధన్‌ఖడ్ సహా మాజీ ఉపరాష్ట్రపతులూ పాల్గొన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈ నెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. ఓటమి తర్వాత జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్ను స్వామి రాధాకృష్ణన్. 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో ఆయన జన్మించారు. కాంగ్రెస్ సానుభూతిపరులైన వ్యవసాయ కుటుంబంలో ఈయన జన్మించారు. పదహారో ఏట నుంచి ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్‌లతో కలిసి పనిచేశారు. సామాజికంగా, ఆర్థికంగా బలమైన కొంగు వెల్లాలర్ (గౌండర్) సామాజికవర్గం నుంచి వచ్చిన ఆయన బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేశారు. 1998 లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులోని కోయంబత్తూరు స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా 1.5 లక్షల ఆధిక్యంతో విజయం సాధించారు. 1999 ఎన్నికల్లో అక్కడినుంచే నెగ్గారు. వాజ్‌పేయీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే 2000లో రాధాకృష్ణన్ కేంద్రమంత్రి కావాల్సి ఉంది. మరో సీనియర్ నేత పొన్ రాధాకృష్ణన్ అప్పట్లో ఆ అవకాశాన్ని చేజిక్కించుకున్నారు. ఇద్దరి పేర్లు ఒకటే కావడంతో అలాంటి పొరపాటు జరిగిందని చెబుతారు. చిన్న వయసులోనే



ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులైన రాధాకృష్ణన్, తన 16వ ఏటనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. తమిళనాడు బీజేపీలో కార్యదర్శిగా, అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1998, 1999 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు. తన అనుచరులు ఆయన్ను 'తమిళనాడు మోదీ' అని పిలుచుకుంటారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన జార?ండ్ గవర్నర్‌గా, తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ సేవలు అందించారు. ఇక.. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా పనిచేశారు. 2004 నుంచి 2007 వరకు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2014, 2019 ఎన్నికల్లో ఓడిపోయారు. అయినప్పటికీ పార్టీలో 'తమిళనాడు మోదీ'గా ఈయన పేరుపొందారు. ఆపై.. రాధాకృష్ణన్ 2023 ఫిబ్రవరి 12న జార?ండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. కొన్నాళ్లు తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టారు. 2024 జులై 27 నుంచి మహారాష్ట్ర గవర్నర్‌గా ఉండి.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో నెగ్గడంతో ఆ హోదాకు రాజీనామా చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, ఆర్.వెంకటరామన్‌ల తర్వాత తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి పీఠాన్ని అధిరోహించిన మూడోవ్యక్తిగా, దక్షిణాది నుంచి ఏడో వ్యక్తిగా రికార్డులకెక్కారు. ఉపరాష్ట్రపతిగా ఆయన పదవీకాలం 2030 వరకు ఉంటుంది.

# ఐఐటీ ఖరగ్‌పూర్ యూటర్న్..
# వెజ్, నాన్-వెజ్ విద్యార్థులకు ప్రత్యేక సీటింగ్ నోటీసు రద్దు

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) ఖరగ్‌పూర్ యూటర్న్ తీసుకున్నది. క్యాంపస్‌లోని హాస్టల్ డైనింగ్ హాల్‌లో వెజ్, నాన్-వెజ్ విద్యార్థులకు వేర్వేరుగా సీటింగ్ కోసం జారీ చేసిన నోటీసును రద్దు చేసింది. హాస్టల్ విద్యార్థులతోపాటు పూర్వ విద్యార్థుల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో వెనక్కి తగ్గింది. ఆగస్ట్ 16న బీఆర్ అంబేద్కర్ డైనింగ్ హాల్‌లో శాఖాహారం, మాంసాహారం విద్యార్థుల కోసం విడిగా సీటింగ్ కేటాయించారు. విద్యార్థులు ఆ మేరకు ఆయా సీట్లలో కూర్చోవాలని నోటీస్ జారీ చేశారు. కాగా, క్యాంపస్‌లోని హాస్టల్స్‌లో నివసించే విద్యార్థులు ఈ చర్యను విమర్శించారు. ఈ విషయం తెలిసిన పూర్వ విద్యార్థులు కూడా దీనిని తప్పుపట్టారు. ఈ చర్య విద్యార్థుల మధ్య విభజనకు దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఐఐటీ ఖరగ్‌పూర్ యాజమాన్యం వెనక్కి తగ్గింది. బీఆర్ అంబేద్కర్ డైనింగ్ హాల్‌లో వెజ్, నాన్ వెజ్ విద్యార్థులకు ప్రత్యేక సీటింగ్ నోటీసును సెప్టెంబర్ 8న రద్దు చేసింది. మరోవైపు ఉన్నత అధికారులకు తెలియకుండా ఈ నోటీసు జారీ అయ్యిందని ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ సుమన్ చక్రవర్తి తెలిపారు. దీని గురించి తెలిసిన వెంటనే



ఉన్నతాధికారులను సంప్రదించి ఆ నోటీస్‌ను రద్దు చేసినట్లు చెప్పారు. విద్యాసంస్థలో ఆహార ప్రాధాన్యతల ఆధారంగా ఎలాంటి విభజన ఉండకూడదని ఆయన అన్నారు.

# భారత సైనికుల్ని కరిగించేందుకు చైనా ఆయుధాలు

**ఇంటర్నెట్‌డెస్క్:** అమెరికా సెనెటర్ బిల్ హాగెర్టీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత సైనికులను కరిగించేందుకు చైనా విద్యుదయస్కాంత ఆయుధాలను వాడిందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందట సరిహద్దు ఘర్షణ సందర్భంగా డ్రాగన్ వాటిని మోహరించిందని పేర్కొన్నారు. పరోక్షంగా గల్వాన్ ఘర్షణను ప్రస్తావించారు. "సుదీర్ఘకాలంగా చైనా, భారత్ మధ్య సంబంధాలు విశ్వాసలేమితో కొనసాగుతున్నాయి. ఐదు సంవత్సరాల క్రితం వివాదాస్పద సరిహద్దు వద్ద ఘర్షణపడ్డాయి. అప్పుడు చైనా విద్యుదయస్కాంత ఆయుధాలను ఉపయోగించింది" అని బిల్ వ్యాఖ్యలు చేశారు. భారత్-చైనా సైనికుల మధ్య 2020లో గల్వాన్ లోయలో ఘర్షణ జరిగింది ఈ సమయంలో ఇరు దేశాల సైనికులు రాళ్లు, కర్రలతో తలపడ్డారు. ఈ ఘర్షణల్లో 20 మంది భారత జవాన్లు అమరులయ్యారు. తమవైపు ఐదుగురు సైనికులు మరణించినట్లు చైనా చెప్పింది. అయితే మృతుల సంఖ్య అంతకంటే ఎక్కువే ఉండొచ్చని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటన తర్వాత రెండు దేశాల



సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల కాలంలో రెండు దేశాల సంబంధాలు కాస్త మెరుగుపడుతోన్న వాతావరణం నెలకొంది. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ గతేడాది కీలక గస్తీ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏడేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించారు. ఎస్సీఓ సదస్సులో పాల్గొన్నారు. అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగిస్తోన్న తరుణంలో ఈ పర్యటన జరిగింది. ఇది అమెరికాకు షాకిచ్చింది. ఈ నేపథ్యంలోనే సెనెటర్ వ్యాఖ్యలు రావడం గమనార్హం. ఇదిలా ఉంటే.. భారత్‌ను చైనాకు దూరం చేసి యూఎస్‌కు దగ్గర చేసుకోవడమే తమ ప్రాధాన్యమని దీనికిముందు అమెరికా రాయబారి సెర్గీ గోర్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. భారత ప్రభుత్వం, అక్కడి ప్రజలతో యూఎస్ సంబంధాలు దశాబ్దాల నాటివన్నారు. చైనీయులతో కంటే తమతోనే వారికి గొప్ప స్నేహం ఉందన్నారు. తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జీ కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొనసాగుతున్న వాణిజ్య చర్చలు కూడా ఆ దిశగానే ఉన్నాయన్నారు.

# భారత్‌ను చైనాకు దూరం చేయడమే మా ప్రాధాన్యం

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్-అమెరికాల మధ్య టారిఫ్ వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఇరుదేశాల మధ్య సంబంధాలపై భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను చైనాకు దూరం చేసి యూఎస్‌కు దగ్గర చేసుకోవడమే తమ ప్రాధాన్యమన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను యూఎస్ వైపునకు తీసుకురావడం అత్యంత ముఖ్యమైన విషయమని గోర్ పేర్కొన్నారు. ఈక్రమంలో దాన్ని చైనా నుంచి దూరం చేయాల్సిఉందన్నారు. తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జీ కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొనసాగుతున్న వాణిజ్య చర్చలు కూడా ఆ దిశగానే ఉన్నాయన్నారు. యూఎస్ మొత్తం జనాభా కంటే భారత్‌లో మధ్యతరగతి ప్రజలే ఎక్కువన్నారు. ఆ దేశ మార్కెట్ అమెరికాకు అపారమైన అవకాశాలను అందిస్తుందన్నారు.

**రష్యా చమురు కొనుగోలు ఆపేస్తేనే.. భారత్‌తో చర్చలు: అమెరికా మంత్రి**

ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న అడ్డంకులు త్వరలోనే



తొలగిపోతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం, అక్కడి ప్రజలతో యూఎస్ సంబంధాలు దశాబ్దాల నాటివన్నారు. చైనీయులతో కంటే తమతోనే వారికి గొప్ప స్నేహం ఉందన్నారు. భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, ఇతర ప్రతినిధులను ట్రంప్ అమెరికాకు ఆహ్వానించారని గోర్ పేర్కొన్నారు. వారు, అమెరికా వాణిజ్య ప్రతినిధి రాయబారి జామిసన్ గ్రీర్‌తో సమావేశమవుతారని వెల్లడించారు. ఈసమావేశంలో ఆశించదగిన ఒప్పందం జరిగే అవకాశం ఉందన్నారు. అమెరికా ప్రజల ప్రయోజనాలు, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాలను తాము కుదుర్చుకుంటామన్నారు.

**ఈ ఏడాది చివర్లో భారత్‌కు ట్రంప్..?**

నవంబరులో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉందని సెర్గీ గోర్ తెలిపారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నారన్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు.

**భారత్‌పై సుంకాలకు.. జీ7 దేశాలపై ఒత్తిడి..!**

ఇదిలాఉండగా.. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగింపునకు రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని అమెరికా చూస్తోంది. అందులో భాగంగా ఆయా దేశాలపై 50-100 శాతం సుంకాలు విధించాలని జీ7 దేశాలపై ట్రంప్ సర్కారు ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. జీ7 దేశాల ఆర్థిక మంత్రులు శుక్రవారం (అమెరికా కాలమానం ప్రకారం) వీడియో కాల్‌లో మాట్లాడుకున్నారు. ఇందులో సుంకాల విధింపుపై చర్చించుకున్నట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది.

## 13 నుంచి 15 వరకు
## ప్రధాని ఐదు రాష్ట్రాల పర్యటన


ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మణిపూర్ సహా ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఆ ఐదు రాష్ట్రాల్లో మిజోరం, అస్సాం పశ్చిమబెంగాల్ బీహార్ రాష్ట్రాలు ఉన్నాయి. ఈ నెల 13 నుంచి 15 వరకు అంటే రేపటి నుంచి సోమవారం వరకు ఈ పర్యటనలు జరగనున్నాయి. ఈ పర్యటనల్లో భాగంగా ప్రధాని మొత్తం రూ.71,850 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాన మంత్రి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. శనివారం ఉదయం 10 గంటలకు మిజోరం రాజధాని ఐజ్వాల్‌లో రూ.9000 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసే బహిరంగసభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12.30 గంటలకు మణిపూర్‌లోని చురాచంద్‌పూర్‌లో రూ.7,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఇంఫాల్‌లో రూ.1200 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించి బహిరంగసభలో మాట్లాడనున్నారు. సాయంత్రం 5 గంటలకు అస్సాం రాజధాని గువాహటికి చేరుకోనున్నారు. అక్కడ భారత రత్న భూపేన్ హజారికా 100వ జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు. ఆదివారం అస్సాంలో రూ.18,530 కోట్ల విలువైన పారిశ్రామిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11 గంటలకు దర్రాంగ్‌లో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం అస్సాం బయో ఇథనాల్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు గోలాఘాట్‌లో నుమాలిగఢ్ రిఫైనరీని ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో 16వ 'కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్-2025' ని ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. అనంతరం బీహార్‌కు వెళ్లి పూర్ణియా ఎయిర్‌పోర్టు కొత్త టెర్మినల్ బిల్డింగును ప్రారంభిస్తారు. అనంతరం పూర్ణియాలో రూ.36 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత నేషనల్ మఖానా బోర్డును ప్రారంభిస్తారు.

## సెప్టెంబర్ 15 నుంచి రుతుపవనాల తిరోగమనం



**న్యూఢిల్లీ:** సెప్టెంబర్ 15వ తేదీ నుంచి వాయవ్య భారతం నుంచి నైరుతీ రుతుపవనాలు తిరోగమనం చెందనున్నట్లు ఇవాళ భారతీయ వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా జూన్ ఒకటో తేదీన కేరళలో నైరుతీ రుతుపవనాలు ఎంటర్ అవుతాయి .ఆ తర్వాత జూలై 8వ తేదీ వరకు దేశవ్యాప్తంగా వర్షాలు నమోదు అవుతాయి. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి వాయవ్య భారతం నుంచి రుతుపవనాలు తగ్గుతూ అక్టోబర్ 15వ తేదీ నాటికి పూర్తిగా కనుమరుగు అవుతాయి. అయితే ఈ ఏడాది పశ్చిమ రాజస్థాన్ నుంచి రుతుపవనాలు సెప్టెంబర్ 15వ తేదీ నుంచే తిరోగమనం చెందనున్నట్లు ఐఎండీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది రుతుపవనాలు.. జూలై 8 కంటే 9 రోజులు ముందుగానే దేశం మొత్తం కమ్మేశాయి. 2020 తర్వాత తొలిసారి రుతుపవనాలు జూన్ 26వ తేదీ కన్నా ముందు కవర్ చేశాయి. ఈ ఏడాది మే 24వ తేదీన కేరళకు రుతుపవనాలు చేరుకున్నాయి. 2009 తర్వాత ఈసారి అనుకున్న తేదీ కన్నా ముందుగా ప్రవేశించాయి. ఆ ఏడాది మే 23వ తేదీన రుతుపవనాలు ప్రవేశించాయి. ఈ ఏడాది వర్షాకాలంలో దేశవ్యాప్తంగా 836.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సాధారణంగా 778.6 ఎంఎం వర్షం కురుస్తుంది. అయితే దాని కంటే ఏడు శాతం అధికంగా వర్షం పడింది. ఈసారి 106 శాతం వర్షం నమోదు అయ్యే అవకాశాలు ఉన్నట్లు మే నెలలో ఐఎండీ అంచనా వేసింది. 96 నుంచి 104 శాతం మధ్య వర్షం నమోదు అయితే, గత 50 ఏళ్ల నుంచి దాన్ని నార్మల్‌గా భావిస్తున్నారు.

## సుప్రీంకోర్టులో సెల్ఫీలు, రీల్స్ ఇక కుదరదు..



**న్యూఢిల్లీ:** ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై సుప్రీంకోర్టు లో నిషేధం విధించారు. హై సెక్యూర్టీ జోన్‌లో ఫోటోలు, వీడియోలు తీయడం ఇక చెల్లదు. ఒకవేళ ఎవరైనా ఈ నియమావళి ఉల్లంఘిస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. శుక్రవారం కోర్టు సెక్రటరీ జనరల్ ఈ సర్క్యూలర్ జారీ చేశారు. ఆ ఆదేశాలు లాయర్లు, ఫిర్యాదుదారులు, ఇంటర్న్‌లు, న్యాయ క్లర్క్‌లు, స్టాఫ్, విజిటర్స్‌కు వర్తించనున్నాయి. కేవలం అధికార ప్రోగ్రామ్‌లకు మాత్రమే ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ అనుమతించనున్నారు. కెమెరాలు, ట్రైపాడ్లు, సెల్ఫీ స్టిక్‌లు, మొబైల్ ఫోన్ల ద్వారా వీడియోలు, రీల్స్ చేయడాన్ని సుప్రీంకోర్టులో బ్యాన్ చేశారు. హై సెక్యూర్టీ జోన్‌లో ఉన్న లాన్ ఏరియా కూడా నిషేధం ప్రదేశం కిందకు వస్తుంది. మీడియా వ్యక్తులు కూడా తమ ఇంటర్వ్యూలు, లైవ్ బ్రాడ్‌కాస్ట్‌లు.. నిర్దేశిత లో సెక్యూర్టీ జోన్ నుంచి చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా రిపోర్టర్ ఆ నియయావళి ఉల్లంఘిస్తే, అతనికి హై సెక్యూర్టీ జోన్‌లో నెల రోజుల పాటు నిషేధం విధించనున్నారు. ఆదేశాలు ఉల్లంఘించే అడ్వకేట్లు, ఇంటర్న్‌లు, న్యాయ సిబ్బందిని సంబంధిత బార్ అసోసియేషన్లకు ఫిర్యాదు చేస్తారు. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు. హై సెక్యూర్టీ జోన్‌లో ఎవరు ఫోటోలు, వీడియోలు తీసినా వారిని అడ్డుకునే అధికారం సెక్యూర్టీ సిబ్బందికి ఉంటుంది.

## ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు

ఢిల్లీ: ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు రావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. దీంతో పలు బెంచ్‌ల న్యాయమూర్తులు.. కోర్టు కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపేశారు. హైకోర్టు ప్రాంగణం ఖాళీ చేయాలని న్యాయవాదులకు భద్రతా సిబ్బంది సూచించారు. బెదిరింపు మెయిల్‌తో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. హైకోర్టు ఆవరణలో మూడు ప్రదేశాల్లో ఆర్డీఎక్స్ అమర్చామని.. పాక్‌తో ఐసిస్‌తో సంబంధాలున్నట్లు మెయిల్‌లో ప్రస్తావించారు. గత నెలలో కూడా పలు స్కూళ్లకు బాంబు బెదిరింపు ఫోన్‌కాల్స్, మెయిల్స్ రావడంతో అప్రమత్తమైన అధికారులు తనిఖీలు చేపట్టిన సంగతివ తెలిసిందే. ఈమెయిల్స్ వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు సైబర్ ఫోరెన్సిక్ దర్యాప్తు చేపడుతున్నారు. ఈ క్రమంలో.. అంతర్జాతీయ అడ్రస్‌లు, వర్చువల్ ప్రాక్సీలు వాడుతున్నట్లు గుర్తించారు. స్కూల్స్, కోర్టులు, గవర్నమెంట్ ఆఫీసులు, బహిరంగ ప్రాంతాలు, ఆఖరికి విమానాల్లోనూ బాంబు ఉందంటూ బెదిరింపులు ఎక్కువగా వస్తున్నాయి.

# టీడీపీపైనే బీజేపీ భారం!

-మొదటిపేజీ తరువాయి

తెలుగుదేశం పార్టీ క్రియాశీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తికరంగా మారుతోంది. ఇక్కడి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ స్థానానికి ఎన్నిక అనివార్యంగా మారింది. ఈ ఏడాది చివర్లో ఎన్నిక జరిగే అవకాశం ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తో పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ప్రకటన రావచ్చు అని అంచనా వేస్తున్నారు. దీంతో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కుతున్నాయి. ప్రధాన పార్టీలు పోటీకి సిద్ధపడుతున్నాయి. కానీ అందరి చూపు తెలుగుదేశం పార్టీ పైనే ఉంది. 2014లో మాగంటి గోపీనాథ్ తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే తెలంగాణలో మారిన రాజకీయ ముఖచిత్రంతో ఆయన కెసిఆర్ వెంట అడుగులు వేస్తారు. జూబ్లీహిల్స్ అనేది సెటిలర్స్ ఎక్కువగా ఉండే ప్రాంతం. అయితే మొన్నటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. అప్పట్లో ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. ఆ సమయంలో ఎన్నికలు రావడంతో టిడిపి బరిలో దిగలేదు. అయితే ఇప్పుడు కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో టిడిపి పోటీ చేసే ఛాన్స్ లేదు. అందుకే ఆ పార్టీ మద్దతు కూడగట్టేందుకు అటు బిఆర్ఎస్, ఇటు బిజెపి ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే గోపీనాథ్ అనారోగ్యంతో మృతి చెందడంతో.. వచ్చిన ఉప ఎన్నికను ఏకగ్రీవం చేయాలని బిఆర్ఎస్ భావిస్తోంది. కానీ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకునే పరిస్థితిలో లేదు. ఇక్కడ బీసీ నేత నవీన్ యాదవ్ కు ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్ కు టిడిపి తో మంచి సంబంధాలు ఉన్నాయి. అందుకే టిడిపి ఓటర్లు నవీన్ యాదవ్ పై మొగ్గు చూపుతారని రేవంత్ అంచనా వేస్తున్నారు. మరోవైపు టిఆర్ఎస్ అభ్యర్థిగా దివంగత మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులను బరిలో దించేందుకు కేసిఆర్ నిర్ణయించారు. 2014లో మాగంటి గోపీనాథ్ టిడిపి ద్వారా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఈ నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గంతో పాటు సెటిలర్స్ అధికంగా ఉన్నారు. వీరంతా టిడిపి సానుభూతిపరులే. మాగంటి కుటుంబం ఇప్పటికీ చంద్రబాబు కుటుంబంతో సన్నిహితంగా మెలుగుతూ వచ్చింది. అందుకే గోపీనాథ్ మృతి చెందినప్పుడు మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు పరామర్శకు వచ్చారు. మొన్న ఆ మధ్య జూబ్లీహిల్స్ కు సంబంధించి మాట్లాడేందుకు కేటీఆర్ నారా లోకేష్ ను కలిసినట్టు కామెంట్స్ వినిపించాయి. స్వయంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ ఆరోపణలు చేశారు. ఇంకోవైపు ఏపీలో తెలుగుదేశం పార్టీతో కీలక భాగస్వామిగా ఉంది భారతీయ జనతా పార్టీ. కేంద్రంలో సైతం టిడిపి కీలక భాగస్వామి. సుదీర్ఘకాలం పొత్తు ద్వారా ముందుకు వెళ్లాలని ఆ రెండు పార్టీలు ఒక నిర్ణయం తీసుకున్నాయి. అందుకే ఇప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సైతం బిజెపి తప్పకుండా టిడిపి సహకారం కోరే అవకాశం ఉంది. బిజెపి సైతం టిడిపి మూలాలు ఉన్న నేతకు టికెట్ ఇచ్చేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. అందుకే ఇప్పుడు తెలుగుదేశం పార్టీ తెలంగాణ లో ముద్ర చాటుకునే అవకాశం వచ్చింది. మరి టిడిపి నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి

# వానలు, వరదలతో అన్నదాత ఘోష



**అదిలాబాద్ :** నిర్మల్ జిల్లాలో గత నెల 27 నుంచి కురిసిన వర్షాలు అన్నదాతలకు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. వాన కాలంలో సాగుచేసిన పంటలకు భారీ వర్షాల వల్ల వాగులు గొర్రెలు చెరువు లు నదులు ఉప్పొంగి ప్రవహించడంతో వరద దాటికి పంటలు నీట మునగడమే కాకుండా కొట్టుకపోయాయి. నిర్మల్ జిల్లాలో 79 వ్యవసాయ కష్టాల పరిధిలో వర్షాలు వరదల వల్ల20, 000 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు అధికారులు వంచన వేస్తున్నారు. జిల్లాలోని కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు స్వర్ణ వాగు ప్రాజెక్ట్ గడ్డన్న శుద్ధ వాగు తో పాటు గోదావరి పరివాహక ప్రాంతమైన బాసర లోకేశ్వరం దిల్వార్పూర్ సొన్ లక్ష్మణ చందా ఖానాపూర్ కడెం దస్తురాబాద్ మండలాల్లో పత్తి సోయా మొక్కజొన్న వరి పసుపు తదితర పంటలు మూడు రోజులపాటు నీటిలోనే ఉండడంవల్ల అధిక నీటితో కూలిపోయినట్టు రైతులు పేర్కొంటున్నారు. దీనికి తోడు సారంగాపూర్ నర్సాపూర్ కుబీర్ కుంటాల తదితర మండలాలు చెరువు అలుగులు వాగుల వల్ల వరదల్లో తీవ్ర నష్టం జరిగినట్టు రైతులు పేర్కొంటున్నారు. నిర్మల్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల రైతులు సాగు చేసుకున్నాం పంటలు నష్టపోవడంతో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించినట్టు తెలిపారు. జిల్లాలోని 79 వ్యవసాయ క్లస్టర్లలో ఏఈవోలు ఆయా కష్టాల పరిధిలో భారీ వర్షాలు వరదల వల్ల దెబ్బతిన్న వివిధ పంటలను సర్వే నెంబరు ఫోటో రైతు పేరు పంట నష్టం ఎకరాలు తదిత వివరాలను నమోదు చేసుకొని ఆన్లన్ చేశారు. జిల్లాలో మొత్తం 12,804 రైతులు 19530 ఎకరాల్లో వివిధ పంటలు నష్టపోయినట్టు తెలిపారు. ఇందులో వరి పంట 59 82 ఎకరాలు పత్తి 38:40 సోయా 62 86 మొక్కజొన్న 18 85 పసుపు 10 62 ఆయిల్ సీడ్ పంట 326 ఎకరాలు నష్టపోగా మిగతాది పప్పు దినుసులు పంటలు కూరగాయ పంటలు నష్టపోయినట్లు అధికారులు సర్వే నిర్వహించారు. వాన కాలంలో పంటలు సాగు చేసుకునేందుకు దుక్కులు దునడాన్ని మొదలుకొని విత్తనాలు వేయడం కలుపు తీయడం ఎరువులు వేయడం కూలీల ఖర్చులు పిచికారి మందులతో ఎకరానికి 10,000 వరకు ఖర్చు వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే అధిక వర్షాలు ఆపై వరదలు పంటలను నీటిలో ముంచడంతో పంట పొలాల్లో నీరు నిలిచిపోవడం వల్ల కూలిపోయి పంట చేతికి వచ్చే అవకాశాలు లేదని ఆయా గ్రామాల రైతులు కన్నీటి పర్యవంతమవుతున్నారు. మరో నెలరోజులు కడితే పంటలు చేతికొచ్చి దశలో తాము పంట కోల్పోలువలసి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు వ్యవసాయ పంట భూములు కోతలు ఏర్పడి ఇసుక మేటలు కూడా వేయడంతో వాటిని తొలగించాలంటే వేలాది రూపాయల ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం సర్వే చేసి పంట నష్టం వివరాలను జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వా నికి ప్రతిపాదనలు పంపిన పరిహారంపై ఇంకా స్పష్టత రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారుఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల నేపథ్యంలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటేనే మేలు జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు. జిల్లాలో భారీ వర్షాలు వరదల వల్ల నష్టపోయిన పంటలను జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి వేడుమ బుజ్జి పటేల్ రామారావు పటేల్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు జరిగిన నష్టం పై విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పరిహారాన్ని ఎకరానికి 25 వేలు చెల్లించాలని బిజెపి ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుండగా అధికార పార్టీ మంత్రి మాత్రం ప్రభుత్వం ఆదుకుంటుంది అని చెప్పారు తప్ప ఎకరానికి ఇంత డబ్బులు ఇస్తామని ఎక్కడ స్పష్టం చేయకపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకునేలా నష్టపరిహారాన్ని ప్రకటించి రెండు పంట పెట్టుబడికి బ్యాంకు రుణాలు అందించాలని జిల్లా రైతులు కోరుతున్నారు

# కొత్త కార్డుల కష్టాలు ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు




**వరంగల్ :** తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన ప్రభుత్వం.. కొత్త వారికి కూడా సెప్టెంబర్ కోటా రేషన్ విడుదల చేసింది. అయితే వీరిలో చాలా మందికి డీలర్లు రేషన్ ఇవ్వడం లేదు. కారణం ఈకేవైసీ పూర్తి చేయకపోవడం. కొందరు ఈకేవైసీ పూర్తి చేసినా.. ఆధార్ అప్‌డేట్ లేకపోవడంతో వారి రేషన్ కార్డు ఈకేవైసీ రావడం లేదు. దీంతో వారంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసింది. జూన్ నెలలోనే మూడు నెలల రేషన్ పంపిణీ చేసిన ప్రభుత్వం సెప్టెంబర్ 1 నుంచి తిరిగి రేషన్ పంపిణీ ప్రారంభించింది. కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నుంచి రేషన్ పంపిణీ చేస్తున్నారు. అయితే కొత్తగా కార్డు పొందిన వారితో పాటుగా.. పాత రేషన్‌కార్డు హోల్డర్లకు ఆధార్ కార్డుకు సంబంధించిన ఓ ఇష్యూ వల్ల సమస్య ఎదుర్కొంటున్నారు. దీంతో డీలర్లు వారికి బియ్యం ఇవ్వడం లేదు. ఇంతకు సమస్య ఏంటి అంటే..రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత రెండేళ్ల నుంచి చెబుతూనే ఉన్నాయి. పైగా ఈకేవైసీ అప్‌డేట్ కోసం గడువు పెంచుతూపోతున్నాయి. అయినా సరే ఇంకా కొందరు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయలేదు. అలానే తాజాగా మంజూరు చేసిన కొత్త రేషన్‌కార్డుల్లో కొత్తగా సభ్యులను చేర్చారు. వీరికి కూడా సెప్టెంబర్ నెలకు సంబంధించిన రేషన్ కోటా విడుదల చేశారు. అయితే వీరంతా బియ్యం పొందాలంటే కచ్చితంగా ఈకేవైసీ చేయించాల్సిందే అంటున్నారు డీలర్లు. చాలా వరకు జిల్లాల్లో సుమారు 80 శాతం మందికి ఈకేవైసీ పూర్తి కాగా.. మరో 20 శాతం మంది మాత్రం ఇంకా పూర్తి చేయలేదు. దీంతో వారికి రేషన్ బంద్ చేస్తామని డీలర్లు చెబుతున్నారు. అయితే వీరిలో కొందరు ఈకేవైసీ చేయించుకున్నప్పటికీ.. వీరి వేలి ముద్రలు అప్‌డేట్ కావడం లేదు. దీని గురించి ఆరా తీయగా.. సదరు వ్యక్తుల ఆధార్ కార్డు అప్‌డేట్ కాలేదని.. అందుకే వారి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి కాలేదని తెలిసింది. చిన్నారులకు ఆధార్ కార్డు అప్‌డేట్ చేయకపోవడం వల్ల వారు ఈకేవైసీకి దూరం అయ్యి.. రేషన్ బియ్యం పొందలేని పరిస్థితి నెలకొంది. దీంతో వీరంతా ఆధార్ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే పలు జిల్లాల్లో ఆధార్ కేంద్రాలు తక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని మండలాల్లో ఆధార్ కేంద్రాలు లేవు. దీంతో వీరు ఇతర మండలాలకు వెళ్తున్నారు. దీంతో పలు ఆధార్ కేంద్రాల వద్ద జనాలు పెద్ద సంఖ్యలో క్యూ కడుతున్నారు. అధికారులు మరిన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది అంటున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ఆలస్యం అయినా పర్లేదు కానీ.. ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకుంటే మంచిది అంటున్నారు. ఆధార్‌కు ఈ-పాస్ యంత్రాన్ని అనుసంధానం చేయడంతో.. తప్పుడు వ్యక్తులు బియ్యం తీసుకోవడానికి వీలుండదు. అందుకే కేవైసీ నిబంధన తప్పనిసరి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చోరీకి పాల్పడింది

-మొదటిపేజీ తరువాయి

వచ్చాయో ఆ ఎమ్మెల్యేలు అంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌ను కలిశామని అంటున్నారు.

కాగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. బీఆర్?ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఇదే అంశంపై తెలంగాణ స్పీకర్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ స్పీకర్ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించారు. వారి వద్ద నుంచి వివరణ తీసుకున్నారు. స్పీకర్ పంపిన నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు.. యూ టర్న్ తీసుకున్నారు. తాము కాంగ్రెస్‌లో చేరలేదని బీఆర్ఎస్‌లోనే ఉన్నామని స్పష్టం చేశారు.

**రైతుల కష్టాలను చూపిస్తే కేసులు పెట్టడం దుర్మార్గం..**
**టీ న్యూస్ రిపోర్టర్‌పై పోలీసుల తీరుపై కేటీఆర్ ధ్వజం**

యూరియా కష్టాలను చిత్రీకరిస్తున్నారని ఖమ్మం జిల్లాకు చెందిన టీ న్యూస్ రిపోర్టర్ సాంబశివరావుపై అక్రమ కేసులు పెట్టడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. రైతుల కష్టాలు చూపిస్తే పోలీసు కేసులు పెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇది రైతుల సమస్యలను పరిష్కరించే సమయం. జర్నలిస్టులను వేధించే సమయం కాదని కాంగ్రెస్ సర్కార్‌కు కేటీఆర్ హితవుపలికారు. రైతుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం, వాటిని బయటపెట్టినందుకు జర్నలిస్టులను, మీడియాను బెదిరించడం ఎంతమాత్రం సరికాదని సూచించారు. ఇది ప్రభుత్వ నిరంకుశత్వానికి, ఇందిరమ్మ పోలీస్ రాజ్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ చాలా ముఖ్యమని అన్నారు. దాన్ని అణిచివేయడానికి పోలీసులను వాడటం అప్రజాస్వామికమని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే సాంబశివరావుపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

**సర్కార్ నడుపుతున్నారా?.. సర్కస్ నడుపుతున్నారా?: కేటీఆర్**

సర్కార్ నడుపుతున్నారా?.. సర్కస్ నడుపుతున్నారా? అంటూ రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల నగరంలో నిన్న ఒక చిన్నారి తెరిచి ఉంచిన మ్యాన్‌హోల్‌లో పడిపోయిందని.. అదృష్టవశాత్తూ పాప ప్రాణాలు దక్కాయి. చేసిన తప్పును దిద్దుకోవాల్సిన మున్సిపల్ శాఖలోని మూడు విభాగాలేమో ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి” అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. “తప్పు హైడ్రాది అని జీహెచ్ఎంసీ ప్రకటిస్తే.. తప్పు మాది కాదు జల మండలిది అని హైడ్రా చేతులు దులుపుకుంది. ఆ వెంటనే అసలు మాకేం సంబంధం లేదని జలమండలి చేతులెత్తేసింది!. మున్సిపల్ శాఖను కేవలం కాసుల వేటకు వాడుకోవడంలో రేవంత్ బిజీగా ఉంటే, ఆయన శాఖలోని విభాగాలేమో సమన్వయలేమితో నగరవాసులకు ప్రత్యక్ష నరకం చూపిస్తున్నాయి” అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గోదావరి, కృష్ణా పుష్కరాలపై స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతోపాటు ఇతర ప్రముఖ ఆలయాలను సందర్శించి ప్రత్యేకంగా జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ప్రతీ ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరుగా ఘాట్స్ డిజైన్లు రూపొందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల్లో పర్యాటక శాఖ, నీటిపారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందో.. లేదో?: మంత్రి సంచలన వ్యాఖ్యలు

ఆదిలాబాద్ : తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను హామీలు ఇచ్చే పరిస్థితులో లేనని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందో.. లేదో అంటూ హాట్ కామెంట్స్ చేశారు ఒకవేళ తాను గెలిచినా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనేది కచ్చితంగా చెప్పలేనన్నారు. బోథన్‌ను రెవెన్యూ డివిజన్ చేయమని వచ్చిన స్థానికుల వద్ద మంత్రి స్థానంలో ఉన్న జూపల్లి ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ఎటువంటి హామీని ప్రజలకు ఇవ్వలేనని, వచ్చే ఎన్నికల్లో తాను గెలిచినా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందో.. రాదో అని అన్నారు. తాను కూడా గెలుస్తానో.. లేదో అనే విషయం కచ్చితంగా చెప్పలేని పరిస్థితుల్లో నియోజకవర్గానికి ఎటువంటి హామీ ఇవ్వలేనన్నారు మంత్రి జూపల్లి.

## సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయి



**హైదరాబాద్:** సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఇతర ఖనిజాల వైపు కూడా మళ్లుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణి సీఎండీ బలరాంతో కలిసి సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సింగరేణి మారుతోంది. ఈ సంస్థ కేవలం ఉపాధికే పరిమితం కాకుండా స్థానికులకు ఒక నమ్మకం కలిగిస్తోంది. సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాకులు దక్కకపోవడం, కొత్త బ్లాకులు కేటాయించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటోంది. కర్ణాటకలోని రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్‌లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో సింగరేణి పాల్గొంది. రాగి, బంగారం మైనింగ్‌ను ఏ సంస్థ చేసినా సింగరేణికి 37.75శాతం రాయల్టీ వస్తుంది. కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలి. గ్రీన్ ఎనర్జీలో కూడా ఈ సంస్థ ప్రవేశించింది. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోంది. మన రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయి. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయి. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు వెళ్లాయి” అని భట్టి విక్రమార్క వివరించారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## విలీనానికి నైజాం ఆక్షేపణ

దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి దేశవ్యాప్తంగా 565 సంస్థానాలు ఉండేవి. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇస్తూనే... సంస్థానాలు ఇండియాలో కలవాలో లేదో నిర్ణయించుకునే అవకాశం సదరు పాలకులకే ఇచ్చారు. ఫలితంగా... మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితుల్లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధ పెట్టి... జునాఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణ కాండకు తెగబడ్డారు. స్వాతంత్ర్యం వచ్చాక దాదాపు 13 నెలలపాటూ... తెలంగాణ ప్రజలు చూడని నరకం లేదు. కనీసం తినడానికి తిండి, తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేశారు. పొట్టకూటికోసం వర్తక వ్యాపారాలకై వచ్చిన శ్వేత జాతీయులు , రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో సమస్త భారతావనిని అంతర్భాగం చేసుకోగా, ఎన్నో సుదీర్ఘ పోరా టాలు, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించినా, నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ ప్రాంతం స్వతంత్రం కావడానికి సంవత్సరంకు పైగా సమయం పట్టింది. 1724-1948 మధ్యకాలం 224 సంవత్సరాల పాటు 8 తెలంగాణ జిల్లాలు, 5 మరట్వాడా జిల్లాలు, 3 కర్ణాటక జిల్లాలతో కలిపి 16 జిల్లాల హైదరాబాద్ రాష్ట్రం మూడు భాషలతో కొనసాగింది. హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పరిపాలనా చివరి అంకంలో ఖాసిం రజ్వీ నేతృత్వంలో రజాకార్ల దళాల దురాగతాలు సహించరాని వైనాయి. ఉద్యమ కారులను గురి చేసిన క్రూరాతిక్రూర అమానుష చిత్రహింసలకు హద్దులు లేకుండా పోయాయి. 90 రకాల పన్నుల విధింపే కాకుండా తమ పలుకు బడిలోని ప్రజలను బానిసలుగా చూస్తూ , వెట్టి చాకిరీలు చేయించు కున్నారు . ప్రజల సొమ్ముతో జల్సాలు చేసుకున్నారు. ఎదిరిస్తే కాల్చి చంపారు. మత మార్పిడులు బలవంతంగా చేశారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయలను అణచివేశారు. స్థానీయ భాషలను, అనాదిగా ఉన్న సంప్రదాయాలను హీనంగా చూశారంటే తెలుగు వారి దుర్గతి స్పష్టమవుతుంది. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో ఆర్యసమాజ్, కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ పోరాటాలు, కవులు, రచయితలు తమతమ పాత్రలు నిర్వహించి, నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యానికి కృషి సల్పారు. నల్గొండలో పురుడు పోసుకున్న నిజాం వ్యతిరేక పోరాటం రాజ్యం అంతటా విస్తరించింది. రావి నారాయణ రెడ్డి, చంద్ర రాజేశ్వరరావు , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి, బొమ్మగాని ధర్మభిక్షం, మాడపాటి హన్మంతరావు , సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ నారాయణరావు, దాశరథి, షోయబుల్లా ఖాన్, అనభేరి ప్రభాకర్ రావు, జమలాపురం కేశవరావు, లక్ష్మీనర్సయ్య, బద్ధం ఎల్లారెడ్డి, మగ్ధూం మొహియుద్దీన్, దొడ్డి కొమురయ్య, కోదాడ నారాయణరావు , బెల్లం నాగయ్య, సింగిరెడ్డి భూపతిరెడ్డి, రాంజీగోండు, కొమురం భీం, రఘునాధరావు కాచే , అలుగు వీరమ్మ, కిషన్ మోదాని, లక్క కిష్టయ్య, బత్తిని మొగిలయ్య, కాటం లక్ష్మీ నారాయణ, మర్రి చెన్నారెడ్డి, వందేమాతరం రాంచందర్ రావు , కర్నె వెంకట కేశవులు ఒక్కరేమిటి... వివిధ పోరాట మార్గాలలో, ఎందరో త్యాగధనులు తమతమ పాత్రలను పోషించి, ప్రాణాలను ఫణంగా పెట్టారు. నారాయణరావు పవార్, శంశాబాద్ గంగారామ్ తో కలిసి ఏకంగా నిజాం పైనే బాంబులు విసిరి సంచలనం సృష్టించారు. దాశరథి కారాగారంలో గోడలపై నిజాం వ్యతిరేక కవితలు రాశారు. కాళోజి, సుద్దాల హనుమంతు, యాదగిరి లక్ష్మీనారాయణ లాంటి వారు జన బాహుళ్య కవితలల్లారు. ఇలా నిజాం వ్యతిరేక పోరాటాలు వివిధ రూపాల్లో ఉద్భృతం అయిన వేళ . . .రజాకార్ల ఆగడాలు, భారత ప్రభుత్వానికి, నిజాంకు మధ్య జరిగిన అన్ని చర్చలూ విఫలమయ్యాయి. భారత దేశంలో విలీనానికి నిజాం అంగీకరించలేదు. రజాకార్ల ఆగడాలు మితిమీరి పోయాయి. మరోవైపు కమ్యూనిస్టుల సాయుధ పోరాటం సాగుతోంది. హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా నైనా , లేక పాకిస్తాన్లో అంతర్భాగంగా నైనా ఉండాలని నిజాం ప్రయత్నిస్తూ, ఐక్య రాజ్య సమితికి నిజాం, భారతదేశంపై ఫిర్యాదు చేయడానికి దూతలను సైతం పంపాడు. పోరాటానికి దేశాల నుండి ఆయుధ సంపత్తిని పొందే కృషి సల్పారు. 1946 - 1948ల మధ్య హైదరాబాదు రాజ్యంలో నెలకొన్న పరిస్థితులు అత్యంత ఉద్రిక్తమైనవి. హైదరాబాదుకు స్వతంత్ర ప్రతిపత్తి కావాలని ఆశిస్తూ, దాన్ని ప్రత్యేక దేశంగా గుర్తించాలని నిజాం ప్రతిపాదించాడు. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సైనిక విభాగమైన రజాకార్ల కు చెందిన ఖాసిం రజ్వి రంగంలోకి దిగడం దానివల్లనే జరిగింది. వాస్తవ పరిస్థితిని నిజాం రాజుకు అర్ధమయ్యేలా చెప్పడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించి, 1947 నవంబర్ 29న యథాతథ స్థితి ఒప్పందం కుదిరింది. 1947 ఆగస్టు 15కు పూర్వపు పరిస్థితికి ఒక సంవత్సరం పాటు కట్టుబడి ఉండాలనేది ఈ ఒప్పంద సారాంశం. నవాబు స్వయంగా ఢిల్లీకి వెళ్లి సర్దార్ పటేల్‌ను కలిసి, 1947 నవంబర్ 29వ యధాతథ ఒప్పందంపై మౌంట్‌బాటన్ నిజాం నవాబు సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా హైదరాబాదులో భారత్ తరపున ఏజంట్ జనరల్‌గా కె.ఎం.మున్షీ నియమితుడయ్యాడు. అయినా నైజాం, ఆయన నియమిత సైన్యం ఆగడాలు ఆగలేదు. ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఆదివాసీలు ఏకమై ఎదురు తిరిగారు. ఎంతో మంది ఉద్యమ నేతలు, కళాకారులు... అందరూ తమ ప్రాణాలు ఫణంగా పెట్టారు. ఉద్యమం అత్యంత తీవ్ర స్థితికి చేరిన స్థితిలో, కేంద్ర ప్రభుత్వం నిజాం సంస్థాన్ని ఇండియాలో కలిపేయమని సర్దార్ వల్లభాయ్ పటేల్‌కి సూచించగా, ఈ క్రమంలోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో " పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. జనరల్ జె. ఎన్. చౌదరి నాయకత్వంలో 1948 సెప్టెంబర్ 13 న సైనిక చర్య ప్రారంభమైంది. భారత సైన్యం విడివడి విజయవాడ, బీదర్ వైపుల నుండి నలు వైపులా ముట్టడికి ముందుకు సాగాయి. ఓటమిని తప్పించుకో లేని నిజాం, దిక్కు తోచక, లేక్ వ్యూ అతిథి గృహంలో ఉన్న భారత ఏజెంట్ మున్షీని కలిసి, లొంగు బాటు నిర్ణయాన్ని ప్రకటించాడు. బొల్లారం వద్ద నిజాం, సర్దార్ పటేల్ ముందు తలవంచి, లొంగి పోవడంతో, సైనిక చర్య సెప్టెంబర్ 17 న సఫలీకృతమైంది. తద్వారా హైదరాబాద్ రాజ్యం, భారత యూనియన్లో విలీనమైంది. నిజాం ప్రధాన మంత్రి లాయక్ అలీని తొలగించి, ఖాన్ రజ్వీని ఖైదు చేశారు. తర్వాత లాయక్, రజ్వీ పాకిస్తాన్ పారి పోయారు. శాసన సభ రద్దు చేయబడి సెప్టెంబర్ 18న సైనిక చర్యను సఫలం చేసిన జే. ఎన్. చౌదరి, సైనిక గవర్నర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు . ఎం. కె. వెల్లోడి ముఖ్యమంత్రి గా, నియుక్తు లైనారు. 1956 ఏప్రిల్ 1న నిజాంకు , భారత ప్రభుత్వానికి ఒప్పందం కుదిరి, నిజాంకు ఏడాదికి పన్నులు లేకుండా, యాభై లక్షల రూపాయల భరణం చెల్లింపు కు, ప్రపంచంలో నిజాం ఎక్కడికి వెళ్ళినా హైదరాబాద్ పూర్వపు రాజుగా బిరుదులు కొనసాగింప బడేందుకు, ప్రభుత్వం అంగీకరించింది. అలా 1956 అక్టోబర్ 31 వరకు నిజాం రాజ్ ప్రముఖ్ గా కొనసాగారు.

# ఇకపై జరిగే బొగ్గు గనులు,ఇతర ఖనిజ గనుల వేలంపాటలో సింగరేణి

**వేలంపాటలో బొగ్గు బ్లాకులు సాధించకపోతే సింగరేణికి గడ్డుకాలం..**

**వేలం పాటలో సింగరేణి బొగ్గుగనులు పొందితే.. సింగరేణికి,రాష్ట్రానికి కూడా లాభదాయకమే**

**సింగరేణి గ్లోబల్ పేరుతో అంతర్జాతీయంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం..**

**వ్యాపార విస్తరణలో భాగంగా బంగారం,రాగి ఖనిజాల అన్వేషణకు సింగరేణికి దక్కిన లైసెన్సు..**

**గ్రీన్ ఎనర్జీ దిశగా పెద్ద ఎత్తున ప్రాజెక్టులు..**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఇంధనశాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క**





**మంచిర్యాల,సెప్టెంబర్12(సూర్యరేఖ)** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న వేలాదిమంది కార్మికుల భవిష్యత్తు,సంస్థ మనుగడను,రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇకపై కేంద్ర బొగ్గుశాఖ నిర్వహించే బొగ్గు గనుల వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని,కొత్త బ్లాకులు సాధించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి,ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు.హైదరాబాద్ లోని డా.బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ ప్రకటన చేశారు. ఇప్పటి వరకు వేలంపాటలో పాల్గొనలేకపోవడం వల్ల సింగరేణి రెండు పెద్ద బొగ్గు బ్లాకులతో పాటు రూ.60 వేల కోట్లు రెవెన్యూ కోల్పోయిందని సింగరేణి వేలం పాటలో బ్లాకులు పొందాలని అందుకు అనుమతించాలని కార్మిక సంఘాలు సింగరేణి బోర్డు కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాయని,సింగరేణి సంస్థలో పనిచేసే 40,000 మంది కార్మికుల,30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్తు సింగరేణి మనుగడ దృష్ట్యా ఇకపై వేలంపాటలో సింగరేణి సంస్థ పాల్గొనాలని నిర్ణయించామని తెలిపారు.గతంలో సింగరేణి ప్రాంతంలోని బొగ్గు బ్లాకులు మొత్తం సింగరేణికి సొంతమై ఉండేవని కానీ సుప్రీంకోర్టు తీర్పు అనంతరం కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని బొగ్గు బ్లాకులను వేలంపాట మార్గం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు కేటాయించడం ప్రారంభించిందని అయితే పలు రకాల భ్రమలు అపోహలు, భావోద్వేగాల కారణంగా సింగరేణిని ఈ వేలంపాటలో పాల్గొనకుండా చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణి సంస్థ వేలంపాటలో పాల్గొనకుండా ఉన్నందువల్ల సింగరేణి గనుల పక్కనే ఉన్న రెండు పెద్ద బ్లాకులు సత్తుపల్లి, కోయగూడెం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయాయని,తద్వారా సింగరేణికి రూ. 60 వేల కోట్ల రెవెన్యూను,రూ.15 వేల కోట్ల లాభాలను కోల్పోయింది అన్నారు.ఇది చాలా ఘోర తప్పిదమని ఆయన విమర్శించారు.వేలంలో సింగరేణి పాల్గొనకపోతే అది ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చుతుందని చెప్పారు.వేలంలో ప్రైవేట్ వ్యక్తులకు బ్లాక్ లు దక్కినా రాష్ట్రానికి రాయల్టీ వస్తుందని,అదే సింగరేణి వేలంలో గనులు దక్కించుకుంటే 40 వేల మంది ఉద్యోగులు,30 వేల మంది పొరుగు సేవల సిబ్బంది భవిష్యత్ కు బాటలు వేస్తుందని,ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి మనుగడ ఉంటుందన్నారు.వేలంలో కేంద్రానికి వచ్చే ఆదాయం ఉండదన్నారు. దేశంలోని ఇతర రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంస్థలు బొగ్గు వేలంపాటలో పాల్గొని బ్లాకులు సాధిస్తున్నప్పుడు సింగరేణి కూడా పాల్గొంటే తప్పేమిటని అన్నారు.పైగా వేలంలో బ్లాకులు పొందినందువల్ల సింగరేణి సంస్థకు అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో లాభం చేకూరనుందని,అలాగే టాక్స్ ల రూపంలో కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుంది అన్నారు. సింగరేణిలో ప్రస్తుతం 38 గనులు ఉన్నాయని కానీ ఈ గనులలో బొగ్గు నిల్వలు తరిగిపోతూ ఉండటం వల్ల మరో ఐదేళ్లలో పది గనులు మూతపడనున్నాయని తద్వారా ఎనిమిది వేల మంది ఉద్యోగులు అవసరానికి మించి ఉంటారన్నారు.వారి ఉద్యోగ భద్రత కోసం కొత్త గనులు అవసరమన్నారు. ప్రస్తుతం సింగరేణి 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తోందని కొత్త బ్లాకులు రానట్లయితే ఈ ఉత్పత్తి సగానికిపైగా పడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు.కాబట్టి సింగరేణి సంస్థపై ఆధారపడి ఉన్న 40వేల మంది కార్మికులు,పరోక్షంగా ఆధార పడి ఉన్న 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సింగరేణి సంస్థ మనుగడను కాపాడాలన్న ఉద్దేశంతో ఇకపై జరిగే ఏ వేలంపాటలో అయినా సరే సింగరేణి సంస్థ పాల్గొనే విధంగా అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. "సింగరేణి గ్లోబల్ " పేరుతో అంతర్జాతీయంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశం కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ గానే కాక సింగరేణి సంస్థ థర్మల్ విద్యుత్,సోలార్ విద్యుత్తు గ్రీన్ ఎనర్జీ రంగాలలో కూడా ప్రవేశిస్తుందని శ్రీ భట్టి విక్రమార్కమల్లు వెల్లడించారు.సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పేరిట సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ల ఏర్పాటులో ముందుకు సాగుతోందన్నారు. ఇందుకోసం కన్సల్టెన్సీని కూడా నియమించుకుందన్నారు.నేడు దేశీయంగా కీలక ఖనిజాలకు ఎంతో డిమాండ్ ఉందని,దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం రంగం సిద్ధం చేసిందన్నారు. ప్రపంచంలో ఎక్కడెక్కడ కీలక ఖనిజాల ఉత్పత్తికి అవకాశం ఉందో పరిశీలించడం కోసం సింగరేణి సంస్థ ఒక ఏజెన్సీని కూడా నియమించుకుందని,ఆ ఏజెన్సీ ఇచ్చే లాభదాయక సూచనలను పరిగణనలోకి తీసుకొని"సింగరేణి గ్లోబల్" పేరుతో ప్రపంచంలోని పలు దేశాల్లో కీలక ఖనిజాల ఉత్పత్తిని సింగరేణి సంస్థ ప్రారంభించనుందని పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం రాగి అన్వేషణకు సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఇటీవల జరిగిన కీలక ఖనిజాల అన్వేషణ వేలంపాటలో కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరులోని దేవదుర్గ్ ప్రాంతంలో బంగారం రాగి అన్వేషణకు 37.75శాతం రాయల్టీతో లైసెన్సు సాధించిందని అన్వేషణ పనులు త్వరలో ప్రారంభిస్తుందన్నారు.అన్వేషణ తర్వాత ఆ ప్రాంతంలో ఎవరు ఆగనులను చేపట్టిన సరే ఆ గనుల పూర్తి కాలం వరకు 37.75 రాయల్టీని సింగరేణికి చెల్లిస్తూ ఉంటారని ఇది సింగరేణికి ఆర్థికంగా ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు.ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ... సింగరేణి ప్రస్తుత గనులు,బొగ్గు ఉత్పత్తి ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. సింగరేణి సంస్థలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే సామర్థ్యం,నైపుణ్యం కలిగిన కార్మికులు, అధికారులు ఉన్నారని అయితే బొగ్గు బ్లాకులు లేకపోవడం వల్ల ఇది సాధ్యం కావడంలేదని,ఇకపై వేలంపాటలో పాల్గొనటానికి రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలపడం వల్ల కొత్త బ్లాకులను సింగరేణి సంస్థ చేపట్టడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఇందుకు సింగరేణి సంస్థ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్వీ సూర్యనారాయణ,డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# టీఎస్ఎస్ఓ చంద్రాయణగుట్ట మండల కమిటీ ఎన్నిక




**రాజేంద్రనగర్,సెప్టెంబర్12(సూర్యరేఖ)** విద్యార్థి దశ నుంచే పోరాటం ముఖ్య ఉద్దేశ్యాలను పోరాటాలతో పొందే సత్ఫలితాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ సోషల్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ అన్నారు.తెలంగాణ సోషల్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (టివిఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో చంద్రాయణగుట్ట మండల కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మీసాల లక్ష్మీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతో పాటు పోరాట స్ఫూర్తిని నింపుకోవాలన్నారు.తెలంగాణ రాష్ట్రం అనేకమంది ఉద్యమకారుల త్యాగాలు పోరాటాల ఫలితంగా లభించిందని,ఆ దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**నూతన కమిటీలో...**

కమిటీ అధ్యక్షుడు సాయికుమార్,ఉపాధ్యక్షుడు సంతోష్,కార్యదర్శులు రవి,దేవదాస్, తారాచంద్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లు గోపాల్ సురేష్ దినేష్ మణికంఠ ఈ కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఓ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట్ రమేష్ గౌడ్,రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మాదరిబోయిన రాజాం దశదినకర్మ కార్యక్రమం




**బెల్లంపల్లి,సెప్టెంబర్12(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ మునిమంద స్వరూప-రమేష్ తండ్రి మాదరిబోయిన రాజాం దశదినకర్మ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ బెల్లంపల్లి ఏసీపీ,1టౌన్ సిఐ,రూరల్ సిఐ,మాజీ ఏఎంసీ ఛైర్మన్ గట్టు మురళీధర్,కాంగ్రెస్ ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్,తదితర రాజకీయ నాయకులు, పోలీస్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాదరిబోయిన రాజాం చిత్రపటానికి నివాళులు అర్పించి,వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.గ్రామస్థులు,పార్టీ కార్యకర్తలు సామాజిక కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ లింగాపూర్‌లో టార్పాలిన్ల పంపిణీ..

**వర్షంలో ఇల్లు కూలి ఇబ్బందులు..**



**రామాయంపేట,సెప్టెంబర్12(సూర్యరేఖ)**రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామానికి చెందిన తుడుం జీవన్ కుమార్ కుటుంబం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. నిన్న రాత్రి మరోసారి వర్షం కురవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది.పేద కుటుంబం పరిస్థితిని గమనించిన సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు శివ తక్షణమే స్పందించారు. కుటుంబ అవసరాలపై స్థానికులు సమాచారం అందించగా,శివ స్వయంగా ముందుకు వచ్చి సహాయం కల్పించే ప్రయత్నం ప్రారంభించారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన దాతలు రాజశేఖర్ రెడ్డి,మేఘన నందూరి (ఇక్షణ ఫౌండేషన్) సానుభూతితో స్పందించారు. వారి సహకారంతో శుక్రవారం టార్పాలిన్ల పంపిణీ చేసి బాధిత కుటుంబానికి అందజేశారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ...ఈ సహాయం పేదలకు నిజమైన అండగా నిలుస్తుంది.ఇలాంటి సమయంలో దాతలు ముందుకు రావడం అభినందనీయం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు శివతో పాటు కాంగ్రెస్ యువ నాయకుడు నవీన్ రెడ్డి, సభ్యులు శ్రీకాంత్,బాధితుడు తుడుం జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ కోర్టుతో అందరికీ ఒకే చోట అన్ని రుచులు..

**సమతుల్య పౌష్టికాహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించిన మాజీ ఎమ్మెల్యే**

**ఫుడ్ కోర్ట్,ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్**



**షాద్ నగర్,సెప్టెంబర్12(సూర్యరేఖ)**అన్ని వర్గాల ప్రజలకు వారికి నచ్చిన రుచులతో కూడిన ఆహారాన్ని అందించే విధంగా షాద్ నగర్ చౌరస్తాలో ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు.కొందుర్గు మండలం ఆగిర్యాల గ్రామానికి చెందిన భిక్షపతి నూతనంగా ఏర్పాటుచేసిన ఫుడ్ కోర్ట్,ను శుక్రవారం ప్రారంభించిన అనంతరం మాట్లాడారు.స్వయం ఉపాధితో హోటల్ వ్యాపారంలో రాణించాలనే దృఢ సంకల్పంతో ఫుడ్ కోర్ట్,ను ఏర్పాటు చేయడం అభినందనీయమని భిక్షు పనితీరును కొనియాడారు.వ్యాపారమే ప్రధానమనే లక్ష్యంతో కాకుండా సమతుల్య పౌష్టికాహారాన్ని ప్రజలకు అందించాలని సూచించారు. ముఖ్యంగా ఫుడ్ కోర్ట్‌లో ఆహార ప్రియులు సేదతీరుతూ భోజనం చేసే విధంగా వాతావరణం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.సుచి శుభ్రత ప్రధానమని వినియోదారుల పట్ల మర్యాద వ్యవహరిస్తూ వ్యాపారరంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ వంకాయల నారాయణరెడ్డి,మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎం.ఎస్.నటరాజన్,మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,మాజీ సర్పంచులు భీమయ్య,ప్రేమ్ కుమార్, నాయకులు వీరేశం గుప్తా, రాములు శేఖర్,ప్రవీణ్, జగన్,రవి సత్యం శ్రీను అంజి తదితరులు పాల్గొన్నారు.

# సబ్జిమండి గంగపుత్ర సంఘంలో 14న ఉచిత ఆరోగ్య శిభిరం,సద్వినియోగం చేసుకొండి

**దోర్నుల శ్రీనివాస్**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్12 (సూర్యరేఖ)** సబ్జిమండి గంగపుత్ర సంఘం యందు14వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు మైత్రి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిభిరం నిర్వహించడం జరుగుతోందని సబ్జిమండి గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్నుల శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం అధ్యక్షులు దోర్నుల శ్రీనివాస్ మాట్లాడుతూ...మైత్రి హాస్పిటల్ సౌజన్యంతో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించు ఉచిత ఆరోగ్య శిభిరంలో డాక్టర్ల కన్సల్టెషన్ తో ఉచిత బీపీ,షుగర్,ఈసీజీ పరీక్షలు నిర్వహింపబడుతాయని తెలిపారు. డాక్టరుల సూచనలు,సలహాల మేరకు ఉచిత మెడిసిన్ (మందులు) అందించడం జరుగుతోందని పేర్కొన్నారు.గంగపుత్ర సంఘం సభ్యులు,మహిళా సోదరీమణులు,గంగపుత్ర బంధుమిత్రులు, సబ్జిమండి,కార్వాన్,జియాగూడ తదితర ప్రాంతాల బస్తీ వాసులు ఉచిత ఆరోగ్య శిభిరంకు విచ్చేసి



ఉచిత పరీక్షలు జరిపించుకొని,ఉచితంగా మందులు పొందాలని సూచించారు.ఉచిత ఆరోగ్య శిభిరం సద్వినియోగం చేసుకొని కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్నుల శ్రీనివాస్ కోరారు.

## మహిళ మోర్చ రాష్ట అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డిని సత్కరించిన కేంసారం సరళ..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్12 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట మహిళ మోర్చ అధ్యక్షురాలుగా డా.శిల్పారెడ్డి రెండవ సారి నియమితులైన సందర్భంగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో డా.శిల్పారెడ్డిని మర్యాద పూర్వకంగా బీజేపీ లాంగరహౌస్ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షులు కేంసారం సరళ కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేంసారం సరళ మాట్లాడుతూ...రాష్టా మహిళ మోర్చ అధ్యక్షురాలుగా రెండవ సారి డా.శిల్పారెడ్డి నియామకం పార్టీని మరింత బలోపేతం చేయడానికి తోడ్పడుతుందని అన్నారు.పార్టీ పిలుపునిచ్చిన అన్ని రకాలుగా కార్యక్రమాలకు సహచర మహిళలతో మీ వెంట నడుస్తామని కేంసారం సరళ తెలిపారు.

# దోమ యాదయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**షాద్ నగర్,సెప్టెంబర్12(సూర్యరేఖ)** దోమ యాదయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. జిల్లేడు చౌదరిగూడ మండలం ఎదిర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త దోమ యాదయ్య సంవత్సరీకం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని వారికి నివాళులర్పించారు.అనంతరం అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... యాదయ్య పార్టీకి చేసిన సేవలు మరువలేనివని అన్నారు.వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని



భరోసానిచ్చారు. వారి వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి,మాజీ ప్రజాప్రతినిధులు, మండల,గ్రామ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కన్నాల,గ్రామపంచాయతీని బెల్లంపల్లి మున్సిపాలిటీలో విలీనం చెయ్యొద్దు..


**సబ్ కలెక్టర్,కు వినతిపత్రం అందజేత**



**బెల్లంపల్లి,సెప్టెంబర్12(సూర్యరేఖ)** కన్నాల,గ్రామపంచాయతీని బెల్లంపల్లి మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని సబ్ కలెక్టర్, మనోజ్,కు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరీ స్వామి,మాజీ సర్పంచ్ మంద అనిత,లు వినతిపత్రం అందజేయడం జరిగింది.కన్నాల గ్రామ ప్రజలు 80 శాతం ఉపాధి హామీ,100 రోజుల ప్రభుత్వ పనిపైన ఆధారపడి ఉండటంతో మున్సిపాలిటీలో విలీనం చేస్తే ఉపాధి హామీ పథకం రద్దవుతుందని,ఇది పేద ప్రజల జీవనోపాధికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలిపారు.అందువలన గ్రామ ప్రజల కోరిక మేరకు విలీనం చేయవద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బమండ్లపల్లి భరత్,మాజీ ఉపసర్పంచ్ గోగార్ల రాజేశం,మాజీ ఉపసర్పంచ్ గుండారపు చంద్రమౌళి,నాయకులు అసంపల్లి నర్సయ్య తోకల మల్లేష్,మంతెన కిరణ్ తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావుకు సభ్యత్వం ఇచ్చిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు

**హైదరాబాద్,సెప్టెంబర్12(సూర్యరేఖ)** మున్నూరు కాపు ముద్దు బిడ్డ,మున్నూరు కాపు భీష్మ పితామహుడు,మాజీ పిసిసి,రాజ్యసభ సభ్యులు వి. హన్మంత్ రావుకి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇందూరి తిరుపతి పటేల్,కడుదల సోమయ్య పటేల్,లు కలిసి శుక్రవారం మున్నూరు కాపు సంఘం సభ్యత్వం ఇచ్చారు.ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ...మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇందూరి తిరుపతి పటేల్,కడుదల సోమయ్య పటేల్,లు మాట్లాడుతూ...రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నికి మున్నూరు కాపు సంఘం నేతలు ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో గౌని సత్యనారాయణ పటేల్,సకినాలా నర్సింగ్ రావు పటేల్,మల్లెల పాపరావు పటేల్,గౌని రాములు పటేల్,శ్రీరంజిత్ పటేల్,లు తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంపికలో పారదర్శకత లేదు

**స్థానిక లీడర్ల ఆధిపత్యంతో అర్హులకు దక్కని లబ్ధి..**

**ఇందిరమ్మ పథకంలో అర్హులెవరు.? పెత్తనం ఎవరిది.!**


**నిజమైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి..**

**ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆగ్రహం**



**షాద్ నగర్,సెప్టెంబర్12(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన పథకాలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల కలలకు రూపం ఇవ్వాల్సింది.కానీ,కొన్ని ప్రాంతాల్లో ఈ పథకం ఆశించిన విధంగా అమలవడం లేదని,ఇప్పటికే ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మండిపడ్డారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంపికలో పారదర్శకత లోపం,స్థానిక లీడర్ల ఆధిపత్యంతో అర్హులకు దక్కక పోవడంపై మీడియా ద్వారా ఘాటుగా స్పందించారు.ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...ఇందిరమ్మ పథకంలో అర్హులెవరు.?పెత్తనం ఎవరిదని,నిజమైన లబ్ధిదా రులకు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అర్హులైన పేదవాడికోసం అందించాల్సిన ఇళ్లు స్థానిక శాసకుల,సీనియర్ లీడర్ల ఆధిపత్యానికి బలైపోతున్నాయని,వాస్తవాలు బయటపడుతున్నా యని తెలిపారు.ఈ పథకం ద్వారా వాస్తవమైన గృహరహితులకు ఇంటి కల నెరవేర్చాలన్న ఉద్దేశం ఉన్నా ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లేకుండా పలుచోట్ల పైరవీలు పరిచయాలు రాజకీయ సమీకరణాలు ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తమవు తోంది.దీంతో అర్హత ఉన్న వారు కోలుకోలేని అన్యాయాన్ని ఎదుర్కొం టున్నారు. అర్హత ఉన్నా పత్రాలు సమర్పించినా మా పేర్లు లిస్ట్‌లో రావడం లేదు. కానీ అర్హత లేని వాళ్ల పేర్లు ఎలా వచ్చాయి. ? అంటూ పలువురు నిరాశ చెందిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు.దీనిపై పలు రాజకీయ విశ్లేషకులు స్పందిస్తూ.. ఇందిరమ్మ పథకం నైతిక బాధ్యతతో అమలవ్వాలని అన్నారు.స్థానిక నేతల హస్తం తప్పనిసరిగా నియంత్రించాలని కోరారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సమగ్ర పరిశీలన జరిపి పునర్విమర్శించాలని సూచిస్తున్నారు.ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన ప్రభుత్వానికి కలెక్టర్లు తహసీల్దార్లు,గ్రామ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. వాస్తవంగా అర్హత ఉన్న గృహరహిత పేదవారిని గుర్తించి,వారికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇది పేదల పథకం.ఇది రాజకీయంగా కాకుండా మానవతా దృష్టితో అమలవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.పైరవీలకు తావు లేకుండా రాజకీయ ఒత్తిళ్లు లేకుండా ఒక నిఖార్సైన అర్హత ఆధారిత విధానంతో ఇళ్లను కేటాయిస్తేనే ఇందిరమ్మ పథకం ఆత్మ సార్థకమవుతుందని ప్రజలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్హులకు పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య డిమాండ్ చేస్తుంది.లేని పక్షంలో రానున్న స్థానిక ఎలక్షన్లో ప్రజలు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి నమ్మే ప్రసక్తిలో లేరని ఆకాష్ నాయక్ తెలియజేశారు.

## యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి





**జలమండలి అధికారులతో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ సమీక్ష సమావేశం..**

**ఉప్పల్,సెప్టెంబర్12(సూర్య రేఖ)** పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలాఅ ధికారులు చర్యలు తీసుకోవాలని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆదేశించారు.వాటర్ వర్క్స్ అధికారు లు,డీజీఎం రజనీకాంత్, మేనేజర్ లావణ్య సత్యనారాయణ,లతో కలిసి కార్పొరేటర్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.డివిజన్ లోని మం జూరైన పనులు,చేయాల్సిన నూతన పనులకు ప్రతిపాదనలు తయారు చేయాల్సిన విషయాలపై సుదీర్ఘంగా సమావేశంలో చర్చించారు. డివిజన్ లోని చిల్కానగర్,బీరప్పగడ్డ,25 కాలనీలో సీవరేజ్,వాటర్ పైప్ లైన్ల నిర్మాణం కోసం నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని మంజూరైన పనులను వెంటనే పూర్తిచేసే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని పనులు జరుగుతున్న సమయాన కచ్చితంగా పర్యవేక్షణ ఉండాలని వారిని ఆదేశించడం జరిగింది.ఈ సమావేశంలో వాటర్ వర్క్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి చొరవతో మల్లాపూర్ లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం





**బస్తీ బాటలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని కాంగ్రెస్ పార్టీ..**
**ఎస్సీ బస్తీలో శరవేగంగా జరుగుతున్న డ్రైనేజీ మరమ్మతుల పనులు..**
**నెమలి అనిల్ కుమార్**

**ఉప్పల్,సెప్టెంబర్12(సూర్యరేఖ)**మల్లాపూర్ డివిజన్ లోని ఓల్డ్ మల్లాపూర్ లో ఇటీవలే నిర్వ హించిన బస్తీ బాట కార్యక్రమంలో వచ్చిన సమస్య ల్లో ఎస్సీ బస్తీలో చాల రోజులనుండి ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ సమస్య తీరనుంది. గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఇచ్చిన మాట ప్రకారం ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్‌రెడ్డి చొరవతో అధికారుల సహకారంతో పనులు శరవేగంగ జరుగుతున్నాయి.ఈ సందర్భంగా అనిల్ కుమార్ పనులను పర్యవేక్షించి అధికారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ అడ్వైసర్ పీజీ.సుదర్శన్ మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ కోయలకొండ రాజేష్ కె.శివ,బస్తీ వాసులు యెడల గణేష్,రఘు ప్రసాద్, సురేష్, నవీన్,హరి, తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట,సెప్టెంబర్12(సూర్యరేఖ)** మండల పరిధిలోని చౌకత్ పల్లికి చెందిన సుజాత అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నియోజకవర్గం ఇంచార్జ్ కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే భవిష్యత్తులో వారి పిల్లలపై చదువుల కొరకు అండగా ఉంటానని కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలయూత్ ప్రెసిడెంట్ మావురంరాజు మాజీ సర్పంచ్ అరుణ్ కుమార్ పత్యనాయక్ రాజు నాయక్,రమేష్,రవీందర్ రెడ్డి, సురమల్లేశం రాములు రాంరెడ్డి ఐలయ్య,బాల్ రెడ్డి,రాజు నాయక్,నాగిరెడ్డి,దేవుల మహారాజ్,అంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన కంఠారెడ్డి తిరుపతి రెడ్డి



**నిజాంపేట,సెప్టెంబర్12(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన బత్తుల రేణుక (44)ఆర్థిక ఇబ్బందులతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీ ఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, మృతురాలి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చింతల స్వామి,తమన్న గారిరామచం ద్రరెడ్డి,తమ్మనగారి బిక్షపతిరెడ్డి,గోపాల్ రెడ్డి,రాజు బొడిగెఎల్లం నరసింహా రెడ్డి,రంగస్వామి, బ్యాగరి తిరుమలయ్య,బ్యాగరి రాజేష్,బత్తుల శ్రీకాంత్, బత్తుల నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

### హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం డైరెక్టర్ గా శ్రీవాణి చౌదరి నియామకం..



**హైదరాబాద్,సెప్టెంబర్12 (సూర్యరేఖ)**ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రం నాగోల్ ప్రాంతానికి చెందిన వి. శ్రీవాణి చౌదరిని తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం డైరెక్టర్ గా హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ నియమించారు.ఈ సందర్భంగా శ్రీవాణి చౌదరి మాట్లాడుతూ...నా మీద నమ్మకం ఉంచి నన్ను మహిళా డైరెక్టర్ గా నియమించినందుకు చైర్మన్ మాధవ్ నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ,లకు ధన్యవాదాలు తెలియజేశారు.నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని,బాధితులకు అండదండగా ఉంటానని బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు.పదవి స్వీకరించినందుకుగాను సంస్థ సభ్యులు,పుర ప్రముఖులు శ్రీవాణి చౌదరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15,16 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు..




**బెల్లంపల్లి,సెప్టెంబర్12(సూర్యరేఖ)**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి బీఏ ఎకనామిక్స్,హిస్టరీ,పొలిటికల్ సైన్స్,పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్,బీకాం బ్యాంకింగ్ ఫైనాన్స్ అండ్ ఇన్సూరెన్స్ బీకాం టాక్సేషన్,బీకాం కంప్యూటర్స్,బీఎస్సీ బాటనీ,జువాలజీ కెమిస్ట్రీ, బిఎస్సీ ఫిజికల్ సైన్స్,మాథ్స్,ఫిజిక్స్,కెమిస్ట్రీ సిబిసిఎస్ కోర్సుల స్పాట్ అడ్మిషన్లు ఈనెల 15,16 తేదీల్లో నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఈ విద్యా సంవత్సరంలో చివరి అవకాశమని,విద్యార్థులు తమ ఒరిజినల్ టిసి,విద్యా ధ్రువీకరణ పత్రాలు జిరాక్స్ కాపీలతో కళాశాలలో హాజరు కావాలని సూచించారు. వివరాలకు 9959269975 నంబర్ లో సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్యే చొరవతో నస్కల్ కు రాకపోకలు ప్రారంభం..



**నిజాంపేట,సెప్టెంబర్12(సూర్యరేఖ)** మండల కేంద్రం నుండి నస్కల్ కు వెళ్లే మార్గంలో వంతెన కూలిపోవడంతో ఇరు గ్రామాలకు రాకపోకలను సుమారు 15 రోజుల నుండి రాకపోకలు బంద్ అయిన విషయము తెలిసిందే. స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,అధికారులు చొరవతో తాత్కాలిక రోడ్డు వేయడంతో ద్విచక్ర,త్రిచక్ర వాహనాలు వెళ్లేందుకు సులువుగా మార్గాన్ని ఏర్పాటు చేశారు.గత రెండు రోజుల నుండి కురిసినవర్షాలకు పనులలో కాస్త ఆలస్యం జరిగిందని,మిగతా పనిని త్వరలోపూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు.దీంతో ఇరు గ్రామాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అధికారులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బూత్ స్థాయి నుండి బీజేపీని బలోపేతం కోసం ప్రత్యేక కేడర్..

**జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్**



**షాద్ నగర్,సెప్టెంబర్12(సూర్యరేఖ)** బూత్‌స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ కోరారు.సంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు.భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గానికి సేవ పక్వాడ్ కార్యక్రమానికి నూతన ఇన్‌చార్జీలు,కన్వీనర్లు,కో-కన్వీనర్లను నియమిస్తూ జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు ఇచ్చిన ప్రత్యేక కార్యక్రమం ద్వారా పార్టీ బలోపేతం కోసం కేడర్ సమన్వయం,బూత్ స్థాయి నుండి కార్యకర్తల శక్తిని మరింతగా పెంచేందుకు ఈ నియామకాలు చేపట్టబడ్డాయి.ప్రతి మండలంలో బీజేపీ జెండా ఎగురవేయడానికి కృషి చేద్దామని తెలిపారు. ఇందులో భాగంగా షాద్ నగర్ టౌన్ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా భూపాల చారి, కన్వీనర్‌గా శ్యామసుందర్,కో-కన్వీనర్‌లుగా షేరీ విష్ణువర్ధన్ రెడ్డి,కాసోజు శివ నియమితులయ్యారు.ఫరూక్‌నగర్ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా మనోహర్ రెడ్డి, కన్వీనర్‌గా ఎం.గణేష్,కో-కన్వీనర్‌లుగా రఘుగౌడ్, రాజునాయక్ ఎంపికయ్యారు.కొందుర్గ్ అధ్యక్షుడిగా సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కన్వీనర్‌గా బోయ శంకర్,కో-కన్వీనర్‌లుగా శ్రీశైలం, బోయ అశోక్ నియమించబడ్డారు. నందిగామ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కన్వీనర్‌గా ప్రభాకర్ చారి,కో-కన్వీనర్‌లుగా విక్రాంత్ గౌడ్ నియమితులయ్యారు. కొత్తూర్ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా వెంకటేశ్ గుప్తా,కన్వీనర్‌గా మంగలి ప్రశాంత్,కో-కన్వీనర్‌లుగా హనుమంత్ నాయక్ నియమితులయ్యారు. కొత్తూర్ సేవ పక్వాడ్ టౌన్ ఇన్‌చార్జిగా చెంది మహేందర్ రెడ్డి,కన్వీనర్‌గా బొడ్డు జగన్,కో-కన్వీనర్‌లుగా సురేందర్,ప్రదీప్ ఎంపికయ్యారు.కేశంపేట్ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా ఆందె బాబయ్య,కన్వీనర్‌గా కొకళ్ళ కుమార్, కో-కన్వీనర్‌లుగా ఎం.ఐలయ్య నరేందర్ రెడ్డి నియమితులయ్యారు.చౌదర్ గూడ సేవ పక్వాడ్ ఇన్‌చార్జిగా దేపల్లి అశోక్, కన్వీనర్‌గా నల్ల ప్రభు, కో-కన్వీనర్‌లుగా నరేష్,ఇంద్రనగర్ రవి నియమితులయ్యారు.

# రైతులకు తప్పని యూరియా కష్టాలు







## యూరియా కోసం రోడ్డు ఎక్కిన రైతన్నలు..

**నిజాంపేట,సెప్టెంబర్12(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ప్రైవేటు ఫర్టిలైజర్ కు యూరియా రావడంతో రైతులు అర కిలోమీటర్ మేరా క్యూలైన్లో నిలబడ్డారు.మండల కేంద్రానికి మూడు లారీల యూరియాలోడ్ వచ్చిన రైతులకు మాత్రం యూరియా కష్టాలు తప్పడం లేదు. ఉదయం 5 గంటల యూరియా కోసం రైతులు క్యూలైన్ లో పడికాపులు కాసే పరిస్థితి ఏర్పడింది.రైతులకు సరిపడా యూరియా ఉన్న రైతుల మాత్రం యూరియా కోసం ఇంత ఇబ్బందులు ఎదుర్కోవడం ఏమిటో అని అధికారులు తల పట్టుకుంటున్నారు. ఉద యం 440 బస్తాలను రైతులకు అందించిన తర్వా త మిగతా రైతులకు యూరియా అందకపోవడంతో యూరియా కోసం రైతులు రోడ్డెక్కి నిరసన తెలిపారు.మండలానికి సంబంధించి మూడు లారీల లోడ్ యూరియా వచ్చిన రైతులు మాత్రం యూరియా దొరకడం లేదని ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు అడ్డుకొని రైతులను నచ్చజెప్పి శాంతింపజేశారు.రైతులు యూరియా కోసం ఇబ్బందులు గురవుతున్న అధికారులు నాయకులు పట్టించుకోపోవడం దారుణమని మండలానికి సంబంధించి సరిపడినంత యూరియాను అందించాలని రైతులు కోరారు.

# మీర్ పేట్ హౌసింగ్ బోర్డులో వాటర్ వాష్ సెంటర్ ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్12(సూర్యరేఖ)** మీర్ పేట్ హౌసింగ్ బోర్డు వాటర్ వాష్ సెంటర్,ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.నిర్వాహకులు,కాంగ్రెస్ నాయకులు సిహెచ్. సురేష్ ముఖ్యఅతిథులు పరమేశ్వర్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... ముందుగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన నిర్వాహకులను అభినదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.యువత కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని, వ్యాపారవేత్తలుగా ఎదగాలని, ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.దేశ భవిష్యత్ కి యువతే వెన్నెముక అన్నారు.హౌసింగ్ బోర్డు వాటర్ వాష్ సెంటర్ నిర్వాహకులు మన్నికైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొంది వ్యాపారాభివృద్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన ప్రెసిడెంట్ కప్పర్ సాయికిరణ్ గౌడ్,శ్రీనివాస్ ముదిరాజ్ ఎన్ఎస్ యుఐ నాయకులు బండిరాల కిషోర్ రాయని ఉదయ్ కిరణ్,మల్లేష్, సురేష్ గౌడ్ అజీజ్,జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్ ఆకాష్ మహేందర్,బాలకృష్ణ, బీసీ సంఘం జేఏసీ చైర్మన్ వెంకన్నగౌడ్,చిన్న రాజు నవీన్ గౌడ్ జెమినీ,గణేష్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజేష్,తరుణ్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మాన్ సాగర్,హిమాయత్ లసాగర్,కు పోటెత్తిన వరద







**నిండు కుండలా జంట జలాశయాలు..గేట్లు ఎత్తివేత**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్12(సూర్యరేఖ)** భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్ జంట జలాశయాలకు వరద పోటెత్తి నిండు కుండలా మారాయి.ఎగువ నుంచి వస్తున్న వరదతో ఉస్మాన్ సాగర్,హిమాయత్ సాగర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు.ఉస్మాన్ సాగర్ 4 గేట్లు 3 ఫీట్ల మేర, హిమాయత్ సాగర్ 3 గేట్లు 4 ఫీట్ల మేర ఎత్తి వరద నీటిని మూసీలోకి అధికారులు వదిలారు.ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను జలమండలి జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. ఉస్మాన్ సాగర్ పూర్తి నీటిమట్టం1790 ఫీట్లు కాగా,ప్రస్తుతం 1789.50 ఫీట్లకు వరద నీరు చేరుకుంది.హిమాయత్ సాగర్ పూర్తి నీటిమట్టం 1763.50 ఫీట్లు కాగా, ప్రస్తుతం 1763.20 ఫీట్లకు వరదనీరు చేరుకుంది.ఈ నీరు ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డుపై ప్రవహిస్తున్నం దున ముందు జాగ్రత్తగా సర్వీస్ రోడ్డుపై పోలీసులు రాకపోకలను నిలిపి వేశారు. నార్సింగి ఔటర్ సర్వీస్ రోడ్డు,ఔటర్ ఎంట్రీ,ఎగ్జిట్‌ను మూసి వేశారు. మరో వైపు మూసీ ఉధృతితో మంచిరేవు ,నార్సింగి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

# తెలంగాణ విమోచన దినోత్సవం 17 సెప్టెంబర్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించాలి





**ఎమ్మెల్సీ విమోచన కమిటీ ఛైర్మన్ సి.అంజిరెడ్డి**
**అమరుల త్యాగాల చరిత్ర భావి తరాలకు తెలువాలి..**
**విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

**షాద్ నగర్,సెప్టెంబర్12(సూర్యరేఖ)**17 సెప్టెంబర్ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలగిరిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.నిజాం రక్కసి పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన అమరవీరులు బండి యాదగిరి,పోరెల్ల దాస్ స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ విమోచన కమిటీ ఛైర్మన్ సి.అంజిరెడ్డి విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,ఈ కమిటీ సభ్యులు పాతూరి కరుణ,గోలి మధుసూదన్ రెడ్డి,జిల్లా అధ్యక్షురాలు శ్రీలత,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విమోచన కమిటీ ఛైర్మన్ సి.అంజిరెడ్డి మాట్లాడుతూ...నిజాం పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న దోపిడీ, అణచివేత, ఖాసీం రజ్వి అమానుష పీడనను చరిత్ర ఎప్పటికీ మరచిపోదు. అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణకు లభించిన స్వేచ్ఛ అన్నారు. విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ విమోచన దినోత్సవం విషయంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనపడుతోంది.మరోవైపు కాంగ్రెస్ అధినేత రేవంత్‌రెడ్డి ఈ దినోత్సవానికి గౌరవం ఇవ్వకుండా ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఈ రెండు తెలంగాణ ప్రజల మనోభావాలను అవమానపరచడం వంటిదేనన్నారు.ఇతర నాయకులు మాట్లాడుతూ...బండి యాదగిరి పోరెల్ల దాస్ వంటి అమరుల త్యాగం వలననే మనకు స్వేచ్ఛ లభించింది.అలాంటి త్యాగాల పట్ల యువత తరాలు స్ఫూర్తి పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమమినికి కడియం రామచందరయ్య అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో మన్మధరెడ్డి,స్థానిక కార్యకర్తలు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# బగ్గు మన్న స్థల వివాదం, ఇరు వర్గాలు పరస్పర దాడి






**ఇరు వర్గాలపై కేసులు నమోదు..**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్12(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ లోని కార్వాన్,రాంసింగ్ పురాలో భూవివాదంలో రెండు వర్గాలు ఒకరి పై ఒకరు దాడులు చేసుకున్న సంఘటన టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కార్వాన్ రాంసింగ్ పురాలో 16 ఎకరాల స్థల వివాదం గత కొన్నేళ్లుగా కోర్టులో నడుస్తుంది.కాగా అనీలా జైషా(75)అనే మహిళకు తన సోదరులతో ఉన్న ఆస్తి తగాదాలో తనకు కోర్టు ద్వారా 3.08 ఎకరాల స్థలం వచ్చిందని,ఈ స్థల వివాదం కోర్టులో ఉన్నందున సాక్ష్యాధారాల సేకరణ కోసం తన లాయర్ అయిన వేణుగౌడ్,తో కలిసి స్థలం పరిశీలనకు వచ్చింది.ఈ సమయంలో ప్రస్తుత వివాదంలో స్థలంలోనే ఉన్న వ్యక్తులు అనీలా జై.షాతో పాటు లాయర్ వేణుగౌడ్,ను అక్కడి నుండి వెళ్ళిపోవాల్సిందిగా సూచించారు.ఈ క్రమంలో రెండు వర్గాలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరుగడంతో లాయర్ వేణుగౌడ్ తో పాటు బాలాజీ అను ఇద్దరిపై దాడి చేయడంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.ఇది గమనించిన అనీలా జై.షా పోలీసులకు సమాచారం అందించి పోలీస్ స్టేషన్,కు వెళ్ళింది.అనీలా జైషా తరపున ఉన్న యువకులు దాడి చేయడంతో కుందన్ లాల్ అనే వ్యక్తి గాయపడ్డాడు.సమాచారం అందుకున్న కుల్సుంపురా ఏసిపి మునావర్ అలీ అధ్వర్యంలో టప్పాచబుత్రా,కుల్సుంపురా,గుడిమల్కాపూర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలపై లాఠీ ఛార్జి చేయడంతో అందరూ అక్కడ నుండి పరారయ్యారు.ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు రెండు వర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టప్పాచబుత్రా ఇన్స్పెక్టర్ బి.అభిలాష్ తెలిపారు.ఈ స్థలం మొత్తం సీలింగ్ ల్యాండ్ గా పేర్కొంటూ గతంలో బోర్డులు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు,ఆ తర్వాత స్థలం మొత్తంలో నిర్మాణాలు జరిగినప్పటికి స్పందించక పోవడంతో రెవెన్యూ అధికారులపై పలు అనుమానాలకు తావిస్తుంది. సదరు వివాదస్పద స్థలంపై తమకు స్టేటస్ కోఅర్డర్ ఉందని,మా స్థలంలోకి ఇతరులు ఎలా చొరబడతారని కాచి సంఘ్ సభ్యులు బల్వీర్ సింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెప్పి చెప్పి ఏర్పాటు చేసిన సమావేశంలో అనిలా జె.షాకి లీగల్ అడ్వైజర్, కౌన్సిల్గా పనిచేస్తున్న అడ్వకేట్ నగారం వేనుగౌడ్ మాట్లాడుతూ... అనిలా జె.షాఓ.ఎస్.నెంబర్ 329/1999 కేసులో దిగువ న్యాయస్థానం నుండి తీర్పు సాధించగా,అనంతరం హైకోర్టు సి.సి.సీ.ఏ నెంబర్ 38/2006 మరియు సి.సి.సీ.ఏ నెంబర్ 225/2008లో కూడా అనుకూల తీర్పులు లభించాయన్నారు. సంబంధిత భూములు సర్వే నంబర్లు 174 నుంచి 181,183 నుంచి 187 గూడిమల్కాపూర్ గ్రామం పరిధిలో ఉన్నాయని ప్రస్తుతం అక్రమ నిర్మాణాలు ఆక్రమణలపై దాఖలైన డబ్ల్యూపి నెంబర్ 13641/2014 కేసు హైకోర్టులో 14 సెప్టెంబర్ 2025న విచారణకు రానున్నందున ఈ క్రమంలో సాక్ష్యాధారాలు సేకరించడానికి



అడ్వకేట్ వేనుగౌడ్ తన క్లయింట్ అనిలా జె.షా తన సహాయకుడు బాలాజీతో కలిసి సైట్ను సందర్శించినప్పుడు భూమి మాఫియా బాల్వీర్ సింగ్,ప్రవీన్ సింగ్,పన్నా సింగ్,సురేందర్ సింగ్,సుభాష్ సింగ్ తదితరులు కలిపి సుమారు 30 మంది దుండగులు అకస్మాత్తుగా దాడి చేశారన్నారు.ఈ దాడిలో వేణుగౌడ్ కాలు విరగగా,సహాయకుడు బాలాజీపై రాడ్లు,కర్రలతో దాడి చేసి తీవ్ర గాయపరిచారన్నారు.దుండగులు అసభ్య పదజాలంతో దూషిస్తూ,మీరు కేసులు వేస్తే మిమ్మల్ని చంపేస్తాం అని బహిరంగంగా ప్రాణహానీ బెదిరింపులు చేశారన్నారు.ఈ దాడి న్యాయ ప్రక్రియను అడ్డుకోవడమే లక్ష్యంగా జరిగిందని, తమకు తమ క్లయింట్ ల ప్రాణాలకు ముప్పు ఉందని ఆవేదన వ్యక్తం చేసారు.

## నల్లంపల్లి గ్రామంలో బర్దిపురం అశోక్ భార్యలక్ష్మి ఆకస్మిక మృతితో కన్నీరు మున్నీరైన గ్రామ ప్రజలు..



**అందోల్,సెప్టెంబర్12(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామానికి చెందిన బర్దిపురం అశోక్ భార్య లక్ష్మి (27) ఆకస్మికంగా మృతి చెందడంతో గ్రామ ప్రజలు, కుల బంధువులు కన్నీరు మున్నీరు అయ్యారు. చిన్నతనంలో లక్ష్మీ చనిపోవడం ఆమెకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె అశ్విని (05)చిన్న కుమార్తె శ్వేత (03)లక్ష్మి చనిపోవటంతో గ్రామ ప్రజలు, బంధువులు కన్నీరు మున్నీరు అయ్యారు. ఒక మంచి వ్యక్తిని ఆ దేవుడు తీసుకెళ్లడం చాలా బాధాకరమని గ్రామ ప్రజలు కంటతడి పెట్టుకుంటూ ఆ దేవుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## బీసీ మహా గర్జన సభ వాయిదా.



**కామారెడ్డి,సెప్టెంబర్12(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 15న నిర్వహించనున్న బీసీ మహాగర్జన బహిరంగ సభ వాయిదా వేసినట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క తెలిపారు.రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో సభను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఆమె తెలిపారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు.సభకు హాజరయ్యే కార్యకర్తలు, నాయకులకు ఇబ్బందులు కలవకూడదని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించారు.తిరిగి సభను ఎప్పుడూ నిర్వహిస్తామని విషయాన్ని త్వరలోనే తెలియజేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క తెలిపారు.

## బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి..

**స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా..**



**నారాయణపేట,సెప్టెంబర్ 12(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా, మద్దూరు మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పని సరిగా అమలు చేయాలని స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా చొంగ్తూ ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఆమె మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.ఆస్పత్రి లోని అన్ని వార్డులను తిరిగి రోగులతో మాట్లాడారు.వైద్య సేవల గురించి రోగులతో వాకబు చేశారు.అనంతరం ఆస్పత్రిలో కలెక్టర్,స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ముఖ్య అధికారులతో ఆస్పత్రి అభివృద్ధి,ప్రగతి అవసరమైన వసతిసదుపాయాల గురించి సమీక్ష నిర్వహించారు.బిల్డింగ్,డ్రగ్స్,పెసిలిటీ,ఎన్ సీడి స్క్రీ నింగ్ టీబీటెస్ట్,తదితర వాటి గురించి చర్చించారు. ఆస్పత్రికి వెయిటింగ్ కుర్చీలు బెడ్స్,అవసరమని ఆర్ఎంవో పావని కోరారు.ఇంకా ఏమైనా అవసరమా ఉంటే ప్రతి పాదనలు పంపించాలని హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా సూచించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ.



**కామారెడ్డి,సెప్టెంబర్12(సూర్యరేఖ)**రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది.ద్వితీయ శ్రేణి నాయకులు ఎవరికి వారే టికెట్లపై ఆశలు పెట్టుకొని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు.ఇప్పటికే గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీ అధిష్టానం దృష్టిలో పడుతున్నారు.జడ్పిటిసి, ఎంపిటిసి అభ్యర్థులుగా మరియు మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా కార్పొరేట్లుగా పోటీ చేసేందుకు సిద్ధమైన ఆశావాహులు ఎవరికి వారే తమ నియోజకవర్గ నాయకుల దగ్గర టికెట్ ఇప్పించాలని కోరుతున్నారు స్థానిక పోరుకు సిద్ధమవుతున్న తమ అనుచరాల్లో కొందరికి టికెట్లు ఇప్పిస్తామని నియోజకవర్గ స్థాయి నాయకులు హామీ ఇస్తున్నట్లు తెలుస్తోంది.కామారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కామారెడ్డి జిల్లాలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం దేశంగా ముందడుగు వేస్తున్నారు దీనికి తోడు ద్వితీయ శ్రేణి నాయకులు పార్టీ కోసం కష్టపడుతున్నారు.

# అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని పోటో రంగం అభివృద్ధి చెందాలి




**ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ఆవిష్కరణ..**
**మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు**

**మందమర్రి,సెప్టెంబర్12(సూర్యరేఖ)** అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని ఫోటో వీడియో గ్రాఫర్ రంగం అభివృద్ధి చెందాలని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19 నుండి 21వ తారీఖు వరకు హైదరాబాద్ లో ఓం కన్వెన్షన్ హాల్లో ఎడిట్ పాయింట్ ఇండియా,ఫోటో టెక్ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో భారీ స్థాయిలో జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్స్ ను శుక్రవారం పురపాలక సంఘం కమిషనర్ తుంగపిండి రాజలింగు ముఖ్యఅతిథిగా విచ్చేసి గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోటోగ్రఫీ పూర్తిగా సృజనాత్మకంగా మారిందని, ఫోటోగ్రఫీ రంగం నిరంతరం అభివృద్ధి చెందుతూ కొత్త సాంకేతికలతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఇటువంటి ఎక్స్పోలు కొత్త పరికరాలు డిజిటల్ టెక్నాలజీలు ప్రజలకు చేరువ అయ్యేందుకు దోహదపడుతాయని తెలిపారు. యువత ఈ రంగాన్ని వృత్తిగా ఎంచుకోవడం ద్వారా మంచి అవకాశాలను పొందగలరని జరగబోయే ఫోటో ట్రేడ్ ఎక్స్ పో విజయవంతం కావాలని కమిషనర్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... ఫోటోగ్రఫీ రంగంలో ఇప్పుడు రానున్న టెక్నాలజీనీ ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు వాడుకోవాలని,ఫోటో ఎక్స్పోలో అత్యాధునిక కెమెరాలు,వర్క్ షాప్,లు కెమెరాలు లెన్సు,డ్రోన్లు, ప్రింటింగ్ పరికరాలు లైటింగ్ పరికరాలు,ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్వేర్లు స్టూడియో మోడల్స్ ప్రదర్శించనునట్లు తెలిపారు. చిన్న స్టూడియో యజమానుల నుండి ప్రొఫెషనల్ వీడియో గ్రాఫర్ల వరకు అందరికీ ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఫోటో రంగం అభివృద్ధికి తోడ్పడేలా ప్రతి ఫోటో గ్రాఫర్స్ ఈ ఎక్స్పోలో జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు ప్రొఫెషనల్ స్టూడియోలు ఆసక్తిగల యువత తప్పక పాల్గొని ప్రయోజనకం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అప్పసు రామన్న, ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్,రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనుకయ్యగౌడ్,మందమర్రి పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్,కోశాధికారి బద్రి సతీష్,గౌరవ సలహాదారులు నక్క తిరుపతి,ఎంవి సత్యనారాయణ,జాడి ముకుందం,ఉపాధ్యక్షులు నక్కపవన్,ఆర్.సుజిత్,వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మణిరాజ్, ప్రచార కార్యదర్శి కె.హరికృష్ణ,కార్యదర్శి పసుల రవి,మంచిర్యాల జిల్లా మాజీ కోశాధికారి సిపతి రవి,మొగిలి,సత్యనారాయణ,ఫోటో వీడియో గ్రాఫర్లు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు పథకం కోసం కాల్ సెంటర్

**మరింత పారదర్శకంగా అమలు..**
**ఒక్క కాల్తో..ఫిర్యాదు..**
**కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించిన..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కౌడిపల్లి/కొల్చారం,సెప్టెంబర్12(సూర్యరేఖ)** ఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అలాగె లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.శుక్రవారం కలెక్టర్ కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించి వడివడిగా నిర్మాణాల జరగాలని అధికారులను ఆదేశించారు.పేదవారి సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందేనని. దీనిలో భాగంగా నిర్మాణ లకు సంబందించి దశలవారిగా లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తుంద న్నారు.ఈ క్రమంలో ఇల్లు నిర్మాణం సమయంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారుల్లో అనేక అనుమానాలు




వస్తున్నాయని, వీటికి సరైన సమాధానాలు చెప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు. హిమాయత్ నగర్లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఏర్పాటు చేశారని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి ఈ కాల్ సెంటర్ను ప్రారంభించారన్నారు.దీనికి 1800 599 5991టోల్ ఫ్రీనంబర్ ను కేటాయించారని ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వర కు పని చేసే ఈ కాల్ సెంటర్ కి లబ్ధిదారులు సామాన్య ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సిబ్బంది తెలుసుకుని వాటిని నోట్ చేసుకుని సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యేలా చూస్తారన్నారు.అంతే కాకుండా లబ్ధిదారులే నేరుగా వెబ్ సైట్ లో వారి ఇంటి నిర్మణాలకు సంబందించిన ఫోటోలను అప్ లోడ్ చేసుకునే అవకాశాన్ని అలాగే వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ ను తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించదన్నారు. అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటి కలను నెరవేర్చుకునే క్రమంలో ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా మొదటి నుండి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తి పారదర్శకంగా అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్ దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలి

**నీతిమాలిన రాజకీయాలకు తెరలేపిన ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్..**
**ప్రజల కోసం కాదు,స్వార్థం కోసమే..**
**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై నిప్పులు చెరిగిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్12(సూర్యరేఖ)** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరి నేడు అభివృద్ధి కోసమే తాను ముఖ్యమంత్రిని కలిశానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అనడం సిగ్గు చేటని బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పై మండిపడుతు ఓ ప్రకటన విడుదల చేశారు.చిల్లర రాజకీయాలకు ప్రకాష్ గౌడ్ పెట్టింది పేరు అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సిన తరుణంలో స్థానిక ఎమ్మెల్యే చిల్లర రాజకీయాలకు తెరలేపారన్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ సిగ్గుమాలిన పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. స్పీకర్ ఎమ్మెల్యేకు నోటీసులు ఇవ్వడంతో తాను బీఆర్ఎస్ లోనే ఉన్నానని ఎమ్మెల్యే సమాధానం విస్తుగొల్పేలా ఉందన్నారు. కాంగ్రెస్ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యేపై శాసనసభాపతి చర్యలు తీసుకోవాలన్నారు.పార్టీ మారిన ఎమ్మెల్యే తమ పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని తోకల శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. ఎమ్మెల్యే ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో ఎందుకు పాల్గొంటున్నారో చెప్పాలన్నారు.అధికారంలో ఏ పార్టీ ఉంటే అదే పార్టీలోకి మారడం ప్రకాష్గౌడ్ కు పరిపాటిగా మారిందన్నారు.గతంలో టీడీపీ నుంచి బీఆర్ఎస్ లోకి,బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారుతూ తన ఆస్తులను కాపాడుకునే ప్రయత్నంచేస్తున్నారన్నారు.అధికారం కోసమే పార్టీ మారుతున్నట్లు చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో రాసుకుపూసుకు తిరిగిన ఫోటోలు,వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయ న్నారు.సీఎం రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకాలు, ప్రశంసలు ఇలా అన్ని చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ ఖండువా కప్పుకోకపోతే తిరిగి పోటీ చేయి అని సవాల్ విసిరారు. లేదంటే పార్టీ మారినట్లు ఒప్పుకోవాలన్నారు. ఇప్పటికీ నాలుగు సార్లు గెలిచానని చెప్పుకుంటున్న ప్రకాష్ గౌడ్ ఎంఐఎం పుణ్యామా అని గెలుస్తున్నావని చురకలు అంటించారు. నీతి లేని రాజకీయాలకు పునాది వేస్తున్నావని,రాజకీయాల్లో కొనసాగాలనుకుంటే రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్



పార్టీ బీఫామ్ తీసుకొని గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందన్నారు. కాంగ్రెస్లో చేరినట్లు చెప్పుకోలేని పరిస్థితి దాపరించిందన్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని,మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు.

## బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయదినోత్సవం..




**రాజేంద్రనగర్,సెప్టెంబరు11(సూర్యరేఖ)** భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు పురస్కరించుకొని శుక్రవారం బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆద్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్(ఎన్ఐపీహెచ్ఎం)లో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ బుద్వేల్ పాఠశాల ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి మాట్లాడుతూ...రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి ఒక రాష్ట్రపతిగా ఎదిగారన్నారు.వారి ప్రేరణను పొంది విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించి భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని,పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని,అప్పుడు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సంతోషిస్తారని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ఖలీద్ హస్నోదిన్ ఆంజనేయులు సబిహారూహి సుష్మ,సుజాత,సత్తయ్యగౌడ్,అశోక్,మాధవి,రమా,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డిని పి.కార్తీక్ రెడ్డి పరామర్శ..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్12(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డిని నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి శుక్రవార పరామర్శించారు.పోరెడ్డి ధర్మారెడ్డి అన్న పోరెడ్డి రవీందర్ రెడ్డి అనారోగ్య కారణంగా ఈ నెల 9న మృతిచెందారు.ఆయన ఇంటికెళ్లి వారి కుటుంబ సభ్యులను కార్తీక్ రెడ్డి పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలియజేశారు.ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు.పోరెడ్డి రవీందర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. పరామర్శించిన వారిలో కోలన్ సుభాష్ రెడ్డి,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,సులేమాన్ నగర్ అధ్యక్షులు జెహరుద్దిన్ రాముయాదవ్ రాజేష్ యాదవ్,పోయిల జీవన్ దాస్,ఎడ్లకాడి సూర్యం,సునీల్ శివ ముదిరాజ్,రావుల జంగయ్య ముకేశ్ జనార్దన్ వివిధ డివిజన్ నాయకులు తదితరులు పరామర్శించారు.

## జీఎస్టీ స్లాబ్,ల తగ్గింపు..మధ్యతరగతి కుటుంబాలకు మేలు



**కామారెడ్డి,సెప్టెంబర్12(సూర్యరేఖ)**కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ స్లాబుల తగ్గింపు పేద మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేస్తుందని కామారెడ్డి జిల్లా భాజపా అధ్యక్షులు నీలం చిన్న రాజులు అన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు 3000 నుంచి 4000 వరకు లాభం చేకూరుతుందని, ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే పేదవారికి జీఎస్టీ తగ్గించడం వల్ల 15 వేల వరకు ఆదా అవుతుందని ఆయన అన్నారు.సెప్టెంబర్ 17న ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని మొక్కలు నాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం.. రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలి..





**అన్ని రకాల వైద్య సేవలు అందించేలా ఏర్పాట్లు.**
**వసతి సౌకర్యాల కల్పనకు కృషి..**
**స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు**

**నారాయణపేట,సెప్టెంబర్12(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లా(కొడంగల్ నియోజకవర్గం)లోని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం,రాష్ట్రంలోని మిగతా ఆరోగ్యకేంద్రాలకు(మోడల్)ఆదర్శంగా నిలవాలని స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు అన్నారు. ఇటీవల కాలంలో కోస్గి సీహెచ్ సీకి వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ప్రజారోగ్యం కాపాడటంలో వైద్యులు చిత్త శుద్ధితో వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు.శుక్రవారం నారాయణపేట జిల్లాలోని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఆమె సందర్శించారు.ఈ సంద ర్భంగా ఆస్పత్రిలోని గైనిక్,పీడియాట్రిక్,మెయిల్, ఫిమేల్ సర్జికల్ వార్డు,ట్రైఏజ్ ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు.చిన్న పిల్లల వార్డులోకి వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులను చూసి ఆప్యాయంగా పలకరించారు.ఆచిన్నారుల తల్లులతో మాట్లాడి పిల్లలకు వచ్చిన డెంగ్యూ జ్వరం,ఎన్ని రోజుల క్రితం నుంచి ఉందని ఆస్పత్రిలో ఎన్ని రోజుల నుంచి చికిత్స పొందుతున్నారని అడిగి తెలుసుకున్నారు.జ్వరం తగ్గే వరకు చాలా జాగ్రత్తగా పిల్లలను చూసుకోవాలని తెలిపారు.కోస్గి సీహెచ్ సీ పరిధిలో గ్రామాలవారి గా ఎన్ని డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయనే వివరాల జాబితా ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్,ను ఆదేశించారు.వాటితో పాటు రోజు వారి ఓపీ,ఐపి వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.అనంతరం ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య అధికారులు,కోస్గి ఆస్పత్రి వైద్య నిపుణులతో ఆమె రెండు గంటలపాటు సమీక్ష జరిపారు.ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తుందని తెలిపారు.ఆ సుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు.సీహెచ్ సీపరిధిలో ఎన్ని పీహెచ్సీ కవర్అవుతున్నాయని అడిగారు.ఎన్ హెచ్ ఎంఎన్ సిడిలు లేవని ఎన్ సిడి ట్రైనింగ్ కోస్గిలోనే జరగాలని ఆదేశించారు. అలాగే బ్లడ్ స్టోరేజ్ యూనిట్ కోస్గిలో ఏర్పాటు చేయాలన్నారు.స్క్రీనింగ్ క్యాంప్ ఈ నెల17 నుండి ప్రారంభించాలని బ్రెస్ట్ క్యాన్సర్ ఓరల్ క్యాన్సర్ గురించి తెలుసుకున్నారు.ఎంత మంది మెడికల్ ఆఫీసర్లు ఉన్నారని ట్రైనింగ్అయిన నర్సింగ్ వాళ్లు ల్యా బ్ లో ఎన్ని టెస్టులు చేస్తున్నారనే విషయాలను అడిగితెలుసుకున్నారు. ఈసీజీ మిషన్ ఉందని,డెంటల్ స ర్వీస్,ఎక్స్ రే,డెర్మటాలాజీ,ఎల్.ఎ ఫ్.టి,ఈఎన్టీ సర్వీస్ ఆప్తాలమాజీ సేవలు అందించేందుకు సమీపంలోని ఆసుపత్రుల నుంచి వారానికి ఒక రోజు ఆయా విభాగాల వైద్య నిపుణులను రప్పించి సేవలు అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఫార్మసీలో సిస్టం ఎంట్రీ కావాలన్నారు.జనరిక్ స్టోర్ ఉందా లేదా అని అడిగారు.ప్రైవేట్ ఆస్పత్రుల ఎంప్యానల్ కచ్చితంగా చేయాలన్నారు కోస్గి సీహెచ్ సీకి ఇంకా ఏమైనారి క్వైర్ మెంట్స్ ఉంటే చెప్పాలని సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని ఆమె సూచించారు. ఈ సమీక్షలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ కుమార్,టిజిఎం ఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ ఫణీంద్రరెడ్డి,ఈడీ కౌటిల్య సిఐఓ మంజునాథ్ నాయక్,అసిస్టెంట్ డైరెక్టర్ మసూద్ ఖాన్,ఐటీఈ అండ్ సీ అధికారి యశ్వంత్,ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్,వైద్యులు అనిరుద్,తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగావకాశాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



**కామారెడ్డి,సెప్టెంబర్12(సూర్యరేఖ)**పాడి పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడలు,యువజన సర్వీసులశాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శుక్రవారం డైరీ కళాశాలతోపాటు రాజంపేటలోని డెయిరీని మంత్రి విజయ డైరీ చైర్మన్ గుత్తాఅమిత్ రెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఇటీవల డైరీ కోర్సుకు బాగా డిమాండ్ పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక డైరీ కళాశాల కామారెడ్డి ఉందని, ప్రస్తుతం బీటెక్ కోర్స్ అందుబాటులో ఉందన్నారు. డెయిరీ ఎంటెక్ కోర్సు ప్రారంభించడానికి కళాశాలకు అన్ని అర్హతలున్నాయన్నారు. ఢిల్లీకి వెళ్లి ఎంటెక్ కోర్సులో తీసుకొచ్చేలా కృషి చేస్తానన్నారు. కొంతకాలంగా డెయిరీ కోర్సు చదివిన విద్యార్థులకు ప్రముఖ డెయిరీ కంపెనీలో మంచి వేతనంతో ఉద్యోగావకాశాలు లభిస్తుండటంతో 2025-26 విద్యాసంవత్సరం ప్రవేశాలకు భారీగా డిమాండ్ పెరిగినట్లు చెప్పారు.గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీలేక విసిగివేసారిన నిరుద్యోగుల జీవితాల్లో కాంగ్రెస్ సర్కార్ సరికొత్త మార్పు తెచ్చిందన్నారు. తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించి,ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు వచ్చిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కే దక్కుతుందన్నారు.యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్టు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి పాడి పరిశ్రమ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలతో విజయ డెయిరీ బలోపేతమైందన్నారు.డెయిరీ అభివృద్ధికి నిధులు కేటాయించడమే కాకుండా అనేక పథకాలను అమలు చేసి రైతులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.టీజీడీడీసీఎఫ్ చైర్మన్గా గుత్తా అమిత్ రెడ్డి డెయిరీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో నిబద్ధతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు.శిథిలావస్థలో ఉన్న డెయిరీని ఆధునీకరించాలని చైర్మన్ మంత్రికి చైర్మన్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట తిరుపతిరెడ్డి కృష్ణారెడ్డి నరసింహారెడ్డి డిడి నాగేశ్వరరావు,జీఎం మధుసూదన్ కవితధనరాజ్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే



**నర్సాపూర్ /కొల్చారం,సెప్టెంబర్ 12 (సూర్యరేఖ)** పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసానిస్తుందని ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు. మెదక్ కి చెందిన వడ్డేపల్లి శంకరయ్య అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. ఆయనకు ప్రభుత్వం నుండి మంజూరైన రూ.2,15,000/లక్షల ఎల్వోసీ పత్రాన్ని శుక్రవారం హైదరాబాద్ లోని మాదాపూర్లోని ఆమె నివాసంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సునితారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఉపాధ్యక్షులు ఉసిరికపల్లి ఆంజనేయులు వీరేశం శ్రీశైలంయాదవ్ పన గారి వెంకటేష్,కుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం..



**నారాయణపేట,సెప్టెంబర్12(సూర్యరేఖ)** దామరగిద్ద మండల తాండ వాసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి, శివకుమార్ రెడ్డి,లకు చిత్ర పటాలకు తండా వాసులు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నారాయణపేట-కొడంగల్ ఎత్తి పోతల పథకంలో భాగంగా దామరగిద్ద తండా వాసుల భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇస్తున్న సందర్భంలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి ప్రత్యేక చోరవ తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రితో రైతుల విషయం సంప్రదింపులు జరిపి,రైతుల బాధలను తెలుసుకొని రూ.20 లక్షల ప్రకారం నష్ట పరిహారం ఇప్పించిన సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదములు తెలుపుతూ..సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి,కుంభం శివకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు గోపాల్ నాయక్,శరణ్ నాయక్,శంకర్ నాయక్ దేవ్యానాయక్ సేన్య నాయక్,హున్య నాయక్ శివ్య నాయక్ లాల్యానాయక్,కేశలమ్మ,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం..


**ఎంపీడీవో రాజేశ్వర్**



**మందమర్రి,సెప్టెంబర్12(సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ఉచితంగా ఏకరూప దుస్తులు అందజేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.రాజేశ్వర్ స్పష్టం చేశారు.మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంపీడీఓ రాజేశ్వర్ ఉచిత ఏకరూప దుస్తులను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో ఏకరూపంతో మెరిసేలా దుస్తులు ఉంటాయని, విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన ఉంటుందని అన్నారు.ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు పుస్తకాలు విద్యాబోధన మధ్యాహ్న భోజనం పూర్తి ఉచితంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్ వాడిలా సమస్యలు పరిష్కరించాలి..

**సెప్టెంబర్15న మంత్రుల ఇండ్లముందు ధర్నా విజయవంతం చేయండి..**
**సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి,జిల్లా కార్యదర్శి బాల్ రామ్**



**నారాయణపేట,సెప్టెంబర్12 (సూర్యరేఖ)** ఫ్రీప్రైమరీ,పీఎం శ్రీవిద్యను అంగన్ వాడి కేంద్రాలకే అప్పగించాలని,ఫేస్ రికగ్నైజ్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్) రద్దు చేయాలని,కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్న హామీ మేరకు కనీస వేతనం రూ.18 వేలు అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 15న మంత్రుల ఇండ్ల ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ విషయం నారాయణపేట జిల్లా కేంద్రంలో జిల్లా స్త్రీ శిశుసంక్షేమ అధికారి కార్యాలయంలో సి.డి.పి.ఓ జయకి వినతి పత్రం అందజేసారు.తెలంగాణ అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లయూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గంలో పశుసంవర్ధక, క్రీడల,యువజనశాఖ మినిస్టర్ వాకిటి శ్రీహరి ఇంటి ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రామ్ తెలిపారు.అంగన్ వాడిల అపరిష్కృత సమస్యలు పరిష్కరించ కుండ పనిభారం పెంచుతూ అనేక కొత్త సమస్యలకు కారణమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా ఆందోళనకు రాష్ట్ర యూనియన్ పిలుపునిచ్చిందని తెలియజేశారు.సెప్టెంబర్ 25న చలో కలెక్టరేట్ నిర్వహించనున్న ట్లు తెలిపారు. దశల వారి ఆందోళన కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు శుక్రవారం జిల్లా స్త్రీసంక్షేమశాఖ కార్యాలయంలో స్థానిక సిడిపిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

# మినిస్ట్రీ వెల్ఫేర్ హాస్టల్‌లో పిల్లలతో భోజనం చేసి హాస్టల్ పరిస్థితులు పరిశీలించిన..మున్సిపల్ కమిషనర్





**బెల్లంపల్లి,సెప్టెంబర్12(సూర్యరేఖ)** బెల్లంపల్లి మినిస్ట్రీ వెల్ఫేర్ హాస్టల్‌ను బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ పరిశీలించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులు,వసతుల నాణ్యతను సమగ్రంగా అర్థం చేసుకోవడం కోసం ఈ పరిశీలన జరిగింది. ముఖ్యంగా పిల్లల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం కీలకం అని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ పిల్లలతో కలిసి భోజనం కూడా చేశారు. ఇది పిల్లలతో సాన్నిహి త్యం పెంపొందించేందుకు,వారి అవసరాలను సమర్థవంతంగా గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. పరిశీలనలో జిల్లా ఇంజినీర్, సహాయక ఇంజినీర్,జూనియర్ అకౌంట్స్ అధికారులు పాల్గొన్నారు.

# సమసమాజ స్థాపనే ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళి



**నారాయణపేట,సెప్టెంబర్12(సూర్యరేఖ)** సీపీఎం వర్గ పోరాటాలను ఉధృతం చేసి కార్మిక సమసమాజ స్థాపన చేయడమే సీతారాంకి అందించే నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామిరెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సిపిఎం జిల్లాకార్యాలయంలో సీతారాం ఏచురి మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో ప్రజా తంత్ర,లౌకిక శక్తుల ఐక్యత కోసం రాజ్యాంగ పరి రక్షణ కోసం సీతారాం ఏచూరి చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. దేశ పార్ల మెంటును ప్రజా సమస్యల చర్చా వేదికగా మార్చి వ్యక్తిగత విమర్శల నుండి పార్లమెంటును దూరం చేసిన ఉత్తమ పార్లమెంటేరియన్ కామ్రేడ్ సీతారాం ఏచురి అని కొనియాడారు. విద్యార్థి దశ నుండే విద్యార్థి పోరాటాలు నిర్వహించి ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. అగ్రకులంలో పుట్టి కులవివక్ష,అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి కమ్యూనిస్టుల,కార్మిక వర్గ ఆలోచన విధానాన్ని ప్రజలకు తెలియజేశారన్నారు. జీవితంలో ఉన్నత స్థానాలలో స్థిరపడే అవకాశాలున్న వాటన్నిటిని వదులుకోని ఎర్రజెండా చేతబట్టి పేదప్రజల కోసం జీవితాంతం పోరాటం చేసిన మహనీయుడు సీతా రాం ఏచూరి అని కొనియాడారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చే అనేక కార్మిక,ప్రజా వ్యతిరేక చట్టాలను వాటి వల్ల దేశానికీ ప్రజలకు కలిగే నష్టాల గురించి తెలియజేసేందుకు అనేక రచనలు చేశారని తెలిపారు. కేంద్రంలో మతోన్మాద పెట్టుబడి దారి ప్రభుత్వాలకు వ్యతి రేకంగా తృతీయ ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటు కోసం తీవ్ర ప్రయత్నంచే శాడని అన్నారు. సీతారాం ఏచూరి స్ఫూర్తితో దేశంలో కార్మిక వర్గ ప్రజా పోరాటాలు నిర్వహించి శ్రామిక రాజ్యాన్ని స్థాపించడం కోసం కృషి చేయాలన్నారు. దేశంలో పెరిగిపోతున్న విద్వేష విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా సమస్యల ప్రాతిపాదికన ప్రజలను సంఘటితపరిచి భారత రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ఉధృత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సామాజిక,రాజకీయ అసమానతలులేని సమాజం కోసం ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడం ద్వారా సీతారాం ఏచూరి కలలుగన్న శ్రామిక రాజ్య స్థాపనకు పునాదులు వేసిన వారమవుతామన్నారు. ఆదిశగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఉద్మల్గిద్ద గోపాల్,బండమీది బలరాం అంజిలయ్య గౌడ్ సీపీఎం జిల్లా నాయకులు కాశప్ప అరుణ్ కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శులు భాను ప్రసాద్,పవన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# హైబ్రిడ్ వరి పరిశోధలనలో కొత్త దృక్పథం




**రాజేంద్రనగర్,సెప్టెంబర్12(సూర్యరేఖ)** కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం యూసీ డేవీస్,కు చెందిన ప్రొఫెసర్ వెంకటేశన్ సుందరేశన్ ఆధ్వర్యంలో పలువురు నిపుణుల బృందం శుక్రవారం రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్)ను సందర్శించారు. ఐఐఆర్అర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరంతో కలసి చర్చించారు. అనంతరం వెబ్ నార్ నిర్వహించారు. వెబ్ నార్ లో ప్రొఫెసర్ వెంకటేశన్ సుందరేశన్ మాట్లాడుతూ...హైబ్రిడ్ వరిలో సింథటిక్ అపో మిక్సిన్ ను సాధించడానికి మిమే విదానంలో పేయిర్ 1,రెక్ 8,ఓఎస్డ్ 1జన్యు కణాలలో మ్యూటేషన్లు ప్రేరేపించడం,గుడ్డు కణంలో బీబీఎం1 జన్యువును పరీక్షించడం జరుగుతుందన్నారు. తమ ప్రయోగశాలలో చేసిన పరిశోధనలలో అలైంగిక పద్ధతి ద్వారా హైబ్రిడ్ మొక్కలు 84శాతం వరకు క్లోనల్ విత్తనాలను ఉత్పత్తి చేసాయన్నారు. ఇవి ఎనిమిది తరాల పాటు స్థిరంగా ఉన్నాయని,ఇది పరిమిత ప్రయోగాత్మకమైన ప్రయత్నాలలో నిరూపితమైందన్నారు. మిమే మార్పుల ద్వారా సాధారణంగా 1ఎన్ గుడ్డు కణం,2ఎన్ గుడ్డు కణంగా మారుతుందన్నారు. దీన్ని బీబీఎం1, డబ్ల్యుఓ ఎక్స్ 9ఏ జన్యుకణాల సహాయంతో సూటిగా పిండంగా మార్చవచ్చన్నారు. ఫలితంగా తల్లిదండ్రి మొక్కల లక్షణాలను యధాతదంగా కొనసాగించే క్లోనల్ విత్తనాలు ఏర్పడతాయన్నారు. అంటే రైతులు మళ్లీ మళ్లీ అదే హైబ్రిడ్ విత్తనాన్ని తదుపరి వంటకు వాడవచ్చన్నారు. కొత్త విత్తనాన్ని కొనాల్సిన అవసరం ఉండదన్నారు. డబ్ల్యుఓ ఎక్స్ 9ఏ జన్యుకణాలు బీబీఎం1 జన్యుకణాలతో కలపి గుడ్డు కణంలో వ్యక్తీకరించడం ద్వారా ఆసామర్థ్యం మరింత పెరుగుతుందన్నారు. దాంతో క్లిష్టమైన సీఎంఎస్ లైన్, అర్ లైన్ విత్తన ఉత్పత్తి విధానం అవసరం లేకుండ పోతుందన్నారు. రైతులు తాము పండించిన అపోమిక్టిక్ హైబ్రిడ్ విత్తనాన్ని తదుపరి పంటకు కూడా సూటి రకాల విత్తనాన్ని వాడినట్లే వాడుకోవచ్చన్నారు. ఈ ఆవిష్కరణ వల్ల హైబ్రిడ్ విత్తన వ్యయం గణనీయంగా తగ్గి రైతులకు,విత్తన ఉత్పత్తిదారులకు పెద్ద ఉపశమనం లభిస్తుందన్నారు. ముఖ్యంగా చిన్న సన్నకారు రైతులు కూడా వరి హైబ్రిడ్ విత్తనాలను సులభంగా కొనుగోలు చేసి ఉపయోగించుకోగలుగుతారన్నారు. ఈ వెబినార్ లో 85 మంది శాస్త్రవేత్తలు,విద్యార్థులు ప్రత్యక్షంగాను,100 మంది ఆన్ లైన్ లో పాల్గొన్నారు.



## టిబిజికేఎస్ నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఓదెలు.



**మందమర్రి,సెప్టెంబర్12(సూర్యరేఖ)** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ తండ్రి మేడిపల్లి పాపయ్య ఇటీవల మరణించగా,వారి స్వగ్రామమైన జమ్మికుంట మండలం రామన్నపల్లి గ్రామానికి వెళ్ళిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే,మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు,మందమర్రి పట్టణానికి చెందిన పలువురు భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు,తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మేడిపల్లి సంపత్,బీఆర్ఎస్ నేత మేడిపల్లి మల్లేష్,లతో పాటు వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మేడిపల్లి పాపయ్య చిత్రపటానికి పూలమాల వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. సంపత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి పాపయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జె.రవీందర్, నాయకులు బండారు సూరిబాబు,కొంగల తిరుపతి రెడ్డి,మద్ది శంకర్,బత్తుల శ్రీనివాస్, బట్టు రాజ్ కుమార్,తోట సురేందర్,పుష్పాల ఓదెలు,నూతి తిరుపతి బానేష్,అనిల్,సాగర్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ



**ముస్తాబాద్,సెప్టెంబర్ 12(సూర్యరేఖ)** బండి సంజయ్ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం ముస్తాబాద్ మండల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు భాజపా జిల్లా,మండల అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,క్రాంతి ఆధ్వర్యంలో 85 సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చదువుకునే విద్యార్థులకు రవాణాకు ఇబ్బందులు ఏర్పడకుండా, సమయం వృథా కాకుండా,ప్రత్యేక తరగతులకు హాజరు కావాల్సి ఉంటుందని,దీనిని దృష్టిలో పెట్టుకొని మోది కానుకగా సైకిళ్లను విద్యార్థిని,విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో మండల విద్యాధికారి రాజిరెడ్డి,స్టేషన్ హౌస్ ఆఫీసర్ గణేష్,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,కార్తీక్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గోపి,మహేశ్వరి, మీసా శంకర్, వంతడుపుల సుధాకర్,రాజు,పప్పుల శ్రీకాంత్,కొల కృష్ణ,చిగురు వెంకన్న రమేష్ మహేందర్,పద్మ,ఉపాధ్యాయులుకార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు త్వరగా పూర్తి

స్త్రాషీ..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సెప్టెంబర్12 (సూర్యరేఖ)** కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం పరిధిలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదులు,పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్ డి.ఈ.యు.యు.ఐ.డి.సి.ఎ. ఈ.వినయ్ కుమార్, లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలు మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం అయినందున విద్యార్థులకు ఎలాంటి సీజనల్ వ్యాధులు,ఎలర్జీ ఇతర లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన తయారీ సమయంలో తాజా కూరగాయలు,నిత్యావసర సరుకులను వినియోగించాలని,వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం అయినందున పాఠశాల పరిసరాలు తరగతి గదులు, వంటశాల ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హార్రర్ ప్రాంచైజీ కాంచన 4 వచ్చేస్తుంది.. రాఘవా లారెన్స్ టీం క్రేజీ న్యూస్..!




కోలీవుడ్ నుంచి వచ్చి తెలుగులో కూడా సూపర్ క్రేజ్ సంపాదించుకున్న హార్రర్ ప్రాంచైజీల్లో టాప్‌లో ఉంటుంది కాంచన. రాఘవా లారెన్స్ స్వీయ దర్శకత్వంలో లీడ్ రోల్స్‌లో నటించిన ఈ ప్రాంచైజీ బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. కాగా తెలుగు, తమిళ ప్రేక్షకులకు ఓ వైపు వినోదం అందిస్తూనే.. మరోవైపు గూస్ బంప్స్ తెప్పించేందుకు కాంచన 4 కూడా వచ్చేస్తుంది. కోలీవుడ్ సర్కిల్ కథనం ప్రకారం కాంచన 4 చిత్రీకరణ సగభాగం పూర్తయింది. రాఘవా లారెన్స్ టీం వీలైనంత త్వరగా కాంచన 4 ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రానికి రాఘవా లారెన్స్ డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తున్నాడు. కాంచన 4లో బాలీవుడ్ భామ నోరా ఫతేహి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీతో కోలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది నోరా ఫతేహి. పూజా హెగ్డే, రష్మిక మందన్నా కూడా కాంచన 4లో టీంతో జాయిన్ కాబోతున్నట్టు వార్తలు వస్తుండగా.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా కాంచన 3 మిక్స్ రివ్యూస్ వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. కాంచన 3 తెలుగులో నాని నటించిన జెర్సీ చిత్రానికి బాక్సాఫీస్ వదదగట్టి పోటీనివ్వడమే కాదు సుమారు 100 కోట్ల వరకు వసూల్లు రాబట్టింది. మరి కాంచన 4 ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఒకటి, రెండు కాదు 8 మూవీస్.. వాటిలో పాన్ ఇండియావి



ఇప్పుడంతా పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తోంది. హీరోలతో పాటు హీరోయిన్లు కూడా చాలా తక్కువగానే సినిమాలు చేస్తున్నారు. ఉన్నంతలో రష్మిక పలు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అయితే ఈమె కంటే బిజీగా ఉన్న మరో బ్యూటీ ఉంది. ఆమెనే మలయాళ బ్యూటీ సంయుక్త. దాదాపు ఏడాదిన్నరగా ఈమె నుంచి కొత్త మూవీ అప్డేట్ అనేదే లేదు. అలాంటిది ఇప్పుడు ఈమె చేతిలో ఏకంగా 8 మూవీస్ ఉండటం విశేషం. ఇంతకీ అవేంటి? వాటి సంగతేంటి? 2016 నుంచి మలయాళంలో సినిమాలు చేస్తున్న సంయుక్త.. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్‌లోకి వచ్చింది. దీని తర్వాత బింబిసార, సర్, విరూపాక్ష.. ఇలా వరస హిట్స్ అందుకుని గోల్డెన్ లెగ్ అనిపించుకుంది. అయితే 2023లో ఈమె హీరోయిన్‌గా చేసిన 'డెవిల్' ఫ్లాప్ అయింది. గతేడాది ఓ తెలుగు మూవీలో అతిథి పాత్రలో కనిపించింది. అప్పటినుంచి ఈమె నుంచి రిలీజులు ఏం లేవు. తీరా ఇప్పుడు చూస్తే ఎనిమిది చిత్రాలు లైన్‌లో ఉన్నాయి. సంయుక్త చేస్తున్న వాటిలో బాలకృష్ణ 'అఖండ 2', పూరీ–విజయ్ సేతుపతి సినిమా, శర్వానంద్ 'నారీ నారీ నడుమ మురారీ', బెల్లంకొండ శ్రీనివాస్ 'హైందవ', నిఖిల్ 'స్వయంభు', లారెన్స్ 'బెంజ్', మహారాణి అనే హిందీ చిత్రం, తెలుగులో ఓ ఫిమేల్ సెంట్రిక్ చిత్రం ఈమె చేతిలో ప్రస్తుతం ఉన్నాయి. వీటిలో 'అఖండ 2'.. ఈ ఏడాది డిసెంబరులో రిలీజ్ కానుంది. మిగిలినవన్నీ కూడా దాదాపు వచ్చే ఏడాది, ఆపై ఏడాది థియేటర్లలోకి రానున్నాయి. సంయుక్త ప్రస్తుతం చేస్తున్న వాటిలో పూరీ–విజయ్ సేతుపతి, అఖండ 2, స్వయంభు.. పాన్ ఇండియా టార్గెట్‌గా తీస్తున్న మిగిలినవన్నీ కూడా ఆయా భాషల్లో తీస్తున్నారు. మరి వీటి వల్ల సంయుక్త కెరీర్ మళ్లీ గాడిన పడుతుందా? హీరోయిన్?గా నిలదొక్కుకుంటుందా అనేది చూడాలి?

# జాతకం మార్చేసిన 200 కోట్ల సినిమా



ఇండస్ట్రీలో అంతే. ఒకే ఒక్క సినిమా రాత్రికి రాత్రి జాతకాలను మార్చేస్తుంది. చిరంజీవికి ఖైదీ, నాగార్జునకు శివ అలా నిలిచిపోయినవే. కాకపోతే హీరోయిన్లకు ఇలాంటి బ్రేక్స్ దొరకడం కష్టం. విజయశాంతికి కర్తవ్యం లాగా ప్రతి ఒక్కరికి అవి సాధ్యం కావు. కానీ కళ్యాణి ప్రియదర్శన్ సుడి బాగుంది. ఇటీవలే విడుదలైన కొత్త లోక చాప్టర్ 1తో ఏకంగా 200 కోట్ల క్లబ్బులో అడుగు పెట్టడంతో తన స్టార్ డమ్ అమాంతం పెరిగిపోయింది. లోకకు సంబంధించి లీడ్ రోల్ తనదే కావడంతో హీరో నస్లీన్ ఎక్కువసేపు కనిపించినా కూడా ఆమె స్థాయిలో గుర్తింపు దక్కించుకోలేకపోయాడు. అలా కళ్యాణికి దశ తిరుగుతోందన్న మాట.


తొమ్మిది సంవత్సరాల క్రితం వచ్చిన కళ్యాణి ప్రియదర్శన్ సరైన బ్రేక్ కోసం చాలానే ఎదురు చూసింది. తెలుగులో డెబ్యూ చేసిన హలో పోయినా చిత్రలహరి మంచి హిట్ గానే నిలిచింది. కానీ రణరంగం డిజాస్టర్ కావడంతో మళ్ళీ ఈ వైపుకు రాలేదు. మలయాళం, తమిళం మీదనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. ఇప్పటిదాకా ఈ అమ్మాయికి పెర్ఫార్మన్స్ పరంగా గొప్ప మార్కులు పడేవి కాదు. హృదయం, తాలుమాల నుంచి తనలో నటిని బయటికి తీసుకురావడం మొదలుపెట్టింది. లోకలోనూ కథ డిమాండ్ మేరకు సీరియస్ ఎక్స్ ప్రెషన్లు ఎక్కువ పెట్టింది కానీ యాక్టింగ్ పరంగా మెరుగయ్యిందనేది వాస్తవం. కూతురు సక్సెస్ పట్ల తండ్రి ప్రియదర్శన్ చాలా సంతోషంగా ఉన్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడిగా ఒకప్పుడు ఎన్నో సూపర్ హిట్స్ ఇచ్చిన ఈయన ఇప్పుడు కూడా డైరెక్షన్ చేస్తూనే ఉన్నారు. 90 దశకంలో నాగార్జున నిర్ణయం, బాలకృష్ణ గాండీవం తీశారు కానీ ఆ రెండూ ఆశించిన అంచనాలు అందుకోలేకపోయాయి. తర్వాత మళ్ళీ ఇటువైపు రాలేదు.



# మాయాజాలాన్ని చూడటానికి సిద్ధంగా ఉండండి..

బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'సన్నీ సంస్కారీకి తులసి కుమారి'. ఇందులో యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. సన్యా మల్హోత్రా, రోహిత్ సరాఫ్, అక్షయ్ ఒబెరాయ్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. రొమాంటిక్ కామెడీ చిత్రంగా రాబోతుండగా.. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను ధర్మ ప్రొడక్షన్, మెంటర్ డిసిపుల్ ఫిల్మ్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుసుకుంటున్న ఈ మూవీ అక్టోబర్ 2న థియేటర్స్‌లోకి రాబోతుంది. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన చిత్రబృందం వరుస అప్డేట్స్ ఇస్తోంది. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ రాబోతున్నట్లు సమాచారం. అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న 'సన్నీ సంస్కారీకి తులసి కుమారి' ట్రైలర్ సెప్టెంబర్ 15న రాబోతున్నట్లు టాక్. ఇక ఈ పోస్ట్‌కు "నీరీక్షణ ముగిసింది. ప్రేమ, రంగుల అతిపెద్ద వేడుక సిద్ధంగా ఉంది. మాయాజాలాన్ని చూడటానికి సిద్ధంగా ఉండండి" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రియులంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు.

# ఆయనతో నా ప్రయాణం అందంగా ఉంటుంది..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'ది రాజా సాబ్'. ఇందులో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, యోగిబాబు, సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తుండగా.. షూటింగ్ కంప్లీట్ కాకపోవడం వల్ల విడుదల వాయిదా పడింది. దీంతో ఈ సినిమా డిసెంబర్ 5న రాబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ మూవీకి సంబంధించిన అప్డేట్స్ కోసం డార్లింగ్ అభిమానులు కళ్లు కాయలు కాసేలా వెయిట్ చేస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక మోహన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. "ప్రభాస్ చాలా అద్భుతమైన వ్యక్తి. ఆయన వయసులో నాకంటే పెద్దవాడు. కానీ ప్రభాస్‌ను చూసినప్పుడు అలా అనిపించదు. ఆయనతో కలిసి పనిచేయడం చాలా మధురంగా అనిపించింది. 'ది రాజాసాబ్'లో మా ప్రయాణం చాలా అందంగా ఉంటుంది. నిజానికి మేము సినిమాను పూర్తి చేశాము. ప్రస్తుతం కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉంది. మీ అందరినీ అలరించేందుకు మా సినిమా సిద్ధంగా ఉంది" అని చెప్పుకొచ్చింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,